జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 21 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 22 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**మూడు దశల్లో దేవస్తానం అభివృద్ధి పనులు**
**మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు**

హైదరాబాద్,మార్చి 20 (ప్రజాజ్యోతి): తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం

మిగతా1 2లో..

## ముగిసిన రంజాన్ ఉపవాసాలు

నేడు పవిత్ర రంజాన్ పండగ

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు.

# ఆరు గ్యారంటీలకు 50,713కోట్లు

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్



- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,
- చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటి సిఎం భట్టి
- అసెంబ్లీలో బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేసింది. దీనిలో భాగంగా ఆరు గ్యారంటీలకు రూ. 50,713 కోట్లను కేటాయించింది. ఈసారి పద్దులో రైతుభరోసాకు రూ. 18 వేల కోట్లను కేటాయించింది. దీనికి సంబంధించిన పూర్తి అంశాలపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా తమ ప్రభుత్వం భావిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వ్యవసాయ దిగుబడులలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. రైతులకు పెట్టుబడి సహాయం కోసం ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.6,000 చొప్పున రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ.12,000 సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ బడ్జెట్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.23,179 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు.**



హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి

మిగతా 2లో..

## విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త

ఇంటర్‌లో బ్రేక్‌ఫాస్ట్ పథకం

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరికి బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అందిస్తామని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బడ్జెట్‌లో ఈ ప్రతిపాదనలను ఉంచారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుని వస్తున్నామన్నారు. ఈ పథకాలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వివరించారు. శుక్రవారం తెలంగాణ

మిగతా 2లో..

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు.. ప్రగల్భాలు

అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి 20 (ప్రజాజ్యోతి): అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్

మిగతా 12లో..

## 5లక్షలతో ఇందిరమ్మ జీవిత బీమా

కోటి 15 లక్షల కుటుంబాలకు లబ్ది

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తీసుకువస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి అమలు చేస్తామని ఆయన వివరించారు. 2026-27 వార్షిక బ్జడెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వార్షిక బ్జడెట్ రూ.3,24,234 కోట్ల

మిగతా 12లో..

# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు..

- హరీష్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం
- పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు
- తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తు
- కమిటీ అధ్యయనం తరువాత ప్రజాభిప్రాయం
- మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం
- రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలకు చెల్లించాం
- కేసీఆర్‌ను గృహనిర్బంధం చేసిన అల్లుడు, కుమారుడు
- హిల్టు భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం
- డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- మీడియతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి 20 (ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని

మిగతా 2లో..



## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాం

- వేయికోట్ల కుంభకోణం జరిగింది
- రిటైర్డ్ అధికారుల నియామకంలో లాలూచీ
- స్కాం వివరాలను అసెంబ్లీలో ఎండగతాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపణ

హైదరాబాద్,మార్చి 20 (ప్రజాజ్యోతి): ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాంలు

మిగతా 12లో..

## సాంకేతిక లోపంతో నిలిచిన మెట్రో సర్వీసులు

కార్యాలయాలకు వెళ్లే సమయంలో ఇబ్బంది

హైదరాబాద్,మార్చి 20 (ప్రజాజ్యోతి): నగరవాసులకు అత్యంత వేగవంతమైన ప్రయాణాన్ని అందించే హైదరాబాద్ మెట్రోలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. అమీర్‌పేట్

మిగతా 12లో..

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

- ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- కేటాయింపులపై హరీష్ పెదవివిరుపు



హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి విరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండి పడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు

మిగతా 12లో..

# ఆలయాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలి

## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

సారంగాపూర్, మర్చి 20,ప్రజా జ్యోతి
ఆలయాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని మాజీ దేవాదాయ శాఖ మంత్రి కాంగ్రెస్ నేత అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.అడెల్లి గ్రామంలో గల శ్రీ మహా పోచమ్మ అమ్మవారికి పదిరే కవిత వేణు చందర్ రెడ్డి దంపతులు రూ. 21 లక్షల విలువైన మకర తోరణాన్ని ఆలయ చేర్మెన్ సింగం భోజ గౌడ్,ఈఓ భూమయ్య కు





విరాళన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వచనాలు అందజేసారు. మాజీ మంత్రి మాట్లాడుతూ తాను దేవదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 7 కోట్లతో ఆలయాన్ని కృష్ణ శిలాలతో పునర్నిర్మాణం చేయించినట్లు తెలిపారు. ఆలయం పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగితే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.వీరితో పాటు ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి,అల్లోల సురేందర్ రెడ్డి,అడెల్లి గ్రామ సర్పంచ్ దండు సాయన్న,దేవ స్థాన చైర్మన్ సింగం భోజ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి,సారంగాపూర్ సర్పంచ్ కునేరు భూమన్న, జాదవ్ నాగపూర్ సర్పంచ్ లలిత బై కైలాష్,మాజీ డీసీఎంస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మాజీ అడెల్లి దేవస్థాన చేర్మెన్ మాధవ్ రావు,అయిటీ చందు,సముద్రాల చూచిరిత రాజు రావ్,మాణిక్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పసుల చంటి

బోథ్, మార్చి 20 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామానికి చెందిన యువ నాయకుడు కాంగ్రెస్ వాదిగా బలమైన ముద్ర వేసుకున్న పసుల చంటిని మరోమారు



కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించింది. ఈమేరకు గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తన పేరును ప్రకటించారని పసుల చంటి ఒక ప్రకటనలో తెలిపారు. పసుల చంటి 2018 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు. ఏఐసిసి, పీసీసీ, డిసిసి పిలుపులే కాకుండా స్థానిక సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించారు. తనపై నమ్మకం ఉంచి రెండవసారి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, ఇన్నేళ్లు వాళ్ల భుజాల మీద ఎత్తుకొని గుర్తింపు ఇచ్చిన సహచర కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాబూరావు, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దేవుల్ తండాలో వైద్య శిబిరం

నేరడిగొండ, మార్చి 20( ప్రజాజ్యోతి):
మండలంలోని దేవుళ్ తండాలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరంలో గర్భిణీలకు ఎన్సిడి టీకాలు ఇచ్చి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఇ ఓ ) పవార్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా గ్రామస్థులకు బీపీ, షుగర్ వంటి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఈఓ రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా జీవనశైలి మార్పుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పవార్ అమ్మిబాయి, అంగన్వాడీ టీచర్ చంద్రబాయి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

సారంగాపూర్, మర్చి 20,ప్రజా జ్యోతి
ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల జాం గ్రామం లో అవగాహన సదస్సు నిర్వహించరు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అటవీ ఉప క్షేత్రధికారి మహమ్మద్ నజీర్ ఖాన్ పాల్గొని



పిచ్చుకల యొక్క ప్రాముఖ్యత, వాటి అంతరించుట గల కారణాలు, పర్యావరణ పరిరక్షణలో వాటి యొక్క పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, పాఠశాల పరిసరాలలో వ్యర్థంగా పడి ఉన్నటువంటి ప్లాస్టిక్ డబ్బాలతో పిచ్చుకల కోసం ఆహారం, నీటి వసతులను కల్పించే విధంగా తొట్టిలను విద్యార్థులతో చేయించి పాఠశాల ఆవరణలో గల చెట్లకు కట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు,ఎఫ్ బి ఓ లు,వెన్నెల, సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా సింగరేణి అభివృద్ధి చెందాలి

మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి): తెలుగు ప్రజల ప్రముఖ పండుగ అయిన ఉగాది సందర్భంగా సింగరేణి భవన్‌లో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధికారులు, కార్మికులు, వివిధ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన
ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తూ, సింగరేణి మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అధిగమించి మరింత ముందుకు సాగాలని, బొగ్గు రంగానికే పరిమితం కాకుండా ఇతర రంగాల్లోకి విస్తరించి, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి




పండుగ సందడిని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, డైరెక్టర్ (కోల్ మూమెంట్స్) వెంకన్న జాధవ్, కోఆర్డినేషన్ డివిజన్ ఏడిఎం భాస్కర్, డివై సివిల్ బాలకృష్ణయ్య, డీఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవ్ సింగరేణి జాత 2వ రోజుకు

మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి): సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ లక్ష్యంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి' జాత రెండవ



రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని పలు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అధిక రాజకీయ జోక్యం పెరిగి సంస్థ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.51 వేల కోట్ల బకాయిలను ఇప్పటికీ చెల్లించకపోవడం వల్ల సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఈ బకాయిల కారణంగా కొత్త గనుల ప్రారంభం, యంత్రాల కొనుగోలు వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, తద్వారా సంస్థ అభివృద్ధి మందగించిందని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల పెండింగ్ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కారుణ్య నియామకాలలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో మెడికల్ బోర్డును నిలిపివేయడం వల్ల అనారోగ్యంతో ఉన్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కానీ మెడికల్ బోర్డును కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా పెర్క్స్‌పై ఇన్కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించాలని, సొంత ఇల్లు పథకాన్ని అమలు చేయాలని, కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న క్లారికల్ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, పెండింగ్ విజిలెన్స్ కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ నెలలో సమ్మెకు పిలుపు నిస్తామని నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కే. బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, నాయకులు బద్రి బుచ్చయ్య, నాగభూషణం, మూడ సుధాకర్, అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, గునిగంటి నరసింగరావు, లచ్చన్న నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్లో భాగంగా మేయర్ పర్యటన

మంచిర్యాలరూరల్ మార్చి20(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్నీ మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య పాల్గొన్నారు.మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి తదితర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా రోడ్ల శుభ్రత,చెత్త తొలగింపు,కాలువల శుద్ధి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో నాయకులు వివరించారు.ఈసందర్భంగా మేయర్ ధర్నీ మధుకర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు





పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ సల్ల రమ్య కూడా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగి,ఆరోగ్య భద్రతకు బలమైన పునాది పడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.
కార్యక్రమాలు ప్రజలలో విశేష స్పందనను రేకెత్తిస్తున్నాయి.ప్రజల సంక్షేమం,పట్టణాల అభివృద్ధి, పరిశుభ్రతతో పాటుగా ఆరోగ్య భద్రత లక్ష్యంగా ఈకార్యక్రమం కొనసాగుతోంది.ఈనేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది."మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత"అనే నినాదంతో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం - డివిజన్ అభివృద్ధే లక్ష్యం

### 50వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ పెట్టం స్వరూప లక్ష్మణ్ "ప్రజా జ్యోతి"తో మాటామంతి

మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి): ఇటీవల జరిగిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన మహిళా కార్పొరేటర్ పెట్టం స్వరూప లక్ష్మణ్ ప్రజల సమస్యల పరిష్కారం, డివిజన్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. "ప్రజా జ్యోతి"తో జరిగిన మాటామంతి లో మహిళా కార్పొరేటర్ పలు అంశాలపై స్పందించారు.
ప్రజా జ్యోతి: ఒక మహిళగా నేటి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావడానికి ఎందుకు అనిపించింది? స్ఫూర్తి ఎవరు?
కార్పొరేటర్: మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, తాను కూడా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తనకు స్ఫూర్తి తన భర్త పెట్టం లక్ష్మణ్ అని పేర్కొన్నారు.
ప్రజా జ్యోతి: కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మీ దృష్టికి వచ్చిన సమస్యలు, ఇచ్చిన హామీలు ఏమిటి?
కార్పొరేటర్: ఎన్నికల సమయంలో ప్రజలు ప్రధానంగా వీధిదీపాలు, మంచి రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలను ప్రస్తావించారని చెప్పారు. గెలిస్తే ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు మంచినీటి సరఫరా, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చానన్నారు.
ప్రజా జ్యోతి: మీ డివిజన్‌లో రాళ్లవాగు సమస్య (వర్షాకాలంలో వరదలు) ఎలా పరిష్కరిస్తారు?
కార్పొరేటర్: రాళ్లవాగు సమస్య పరిష్కారం కోసం కరకట్ట నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీప డివిజన్‌లో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని, కార్మెల్ హైస్కూల్ నుంచి శివాలయం వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు పనులు కొనసాగుతున్నాయని వివరించారు.
ప్రజా జ్యోతి: ఒక మహిళ కార్పొరేటర్‌గా మహిళల కోసం ప్రత్యేకంగా ఏమి చేస్తారు?
కార్పొరేటర్: మహిళా గ్రూపులను ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు.
ప్రజా జ్యోతి: మీ డివిజన్‌లో కార్పొరేషన్ నుంచి ఏ అభివృద్ధి పనులు కావాలని కోరుకుంటున్నారు?
కార్పొరేటర్: మహిళా సంఘానికి భవనం, ఓపెన్ జిమ్, చిన్నారుల పార్క్, డివిజన్ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు అవసరమని చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ కార్యాలయం కోసం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారం అందించినట్లు పేర్కొన్నారు.



ప్రజా జ్యోతి: మీరు బీఆర్ఎస్ పార్టీ నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉంటాయి?
కార్పొరేటర్: తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధినని, అదే పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కార్పొరేటర్‌గా కార్పొరేషన్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తానని, పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# మండల నూతన ఉప సర్పంచ్ ల కార్యవర్గం ఏర్పాటు

సారంగాపూర్, మర్చి 20,ప్రజా జ్యోతి
మండల ఉప సర్పంచ్ ల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీకాంత్ రెడ్డి (కౌట్ల),ఉపాధ్యక్షులుగా రాథోడ్ ఉమేష్



రాంసింగ్ తండా, ప్రధాన కార్యదర్శిగా వెల్మల ప్రశాంత్,కోశాధికారిగా శ్రీకాంత్ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పూలమాల, శాలువాతో సత్కరించారు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ జ్ఞాన దీక్ష వేడుకలు

సారంగాపూర్, మర్చి 20,ప్రజా జ్యోతి
మండల కేంద్రంలో గల మిత్ర టింబర్ డిపో వద్ద దమ్మ సేవకుడు పిల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ముందుగా మహనీయులైన గౌతమ బుద్ధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రామాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు.
ఈ సందర్భంగా ముగ్గురు బౌద్ధ ఉపాసకులు వంజర్ గ్రామానికి చెందిన నిమ్మల రఘు, వెంకటేష్, చించోలి బి గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ లు భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష ను స్వీకరించారు. తెల్లని దుస్తులు ధరించి నీలి కండువాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవలే ఉత్తమ అధికారి అవార్డు పొందిన బాసర జోన్ లోని నర్సాపూర్ జి మండలం లో ఫారెస్ట్ సెక్షన.

# మండల సర్పంచుల సంగం అధ్యక్షులుగా

## గుగులావత్ రాజు నాయక్

ఖానాపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి )
ఖానాపూర్ మండల సర్పంచ్‌ల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం మండల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నాము. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా మేడంపల్లి సర్పంచ్



గుగ్లావత్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పోలంపెల్లి సచిన్, ఉపాధ్యక్షులుగా చేగంటి మల్లేష్, కోశాధికారిగా శ్రీమతి పెట్టెం రాధా శేఖర్, కార్యదర్శులుగా ఆత్రం అర్జున్, చింతల మల్లేష్, పాడిగెల మల్లేష్, గౌరవ అధ్యక్షురాలిగా శ్రీమతి కొక్కుల సుభద్ర,ముఖ్య సలహాదారులుగా ఏలేటి ప్రశాంత్ రెడ్డి, జక్కుల నవీన్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

# అభివృద్ధికి ఆదర్శనీయం



కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 20 ప్రజా జ్యోతి
కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల సామేల గ్రామపంచాయతీలో రాత్రి వేళలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉగాది పండగ సందర్భంగా ప్రతి ఇంటికి వెలుతురు ఉండేలా గ్రామపంచాయతీ సర్పంచ్ వద్దురే సంతోష్ ఆధ్వర్యంలో వీధి దీపాలు అమర్చడంతో సంతోషం వ్యక్తపరుస్తూ గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి ఆదర్శనీయమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగభూషణ్ గ్రామ పటేల్ వద్దురే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పచ్చడి పంపిణీ చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

మంచిర్యాల, 20,మార్చి (ప్రజా జ్యోతి):
సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా పచ్చడి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితం అనేది కష్టసుఖాల సమ్మేళనమని, ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచుల్లాగానే మన జీవితంలో కూడా వివిధ అనుభవాలు ఉంటాయని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలను తొలగించి, సుఖశాంతులను తీసుకురావాలని భగవంతుని ప్రార్థించారు. అందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్యతో పాటు నాయకులు రాంరెడ్డి, పర్వతాల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదుల, రేవల్లి మండలాల్లో నూతన తహసీల్దార్ కార్యాలయాలు త్వరలో ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి):
ఏదుల, రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఆయన ఏదుల, రేవల్లి మండలాల్లో పర్యటించి, అక్కడ నూతనంగా నిర్మించి





ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనాల నిర్మాణ నాణ్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కార్యాలయాలను నూతన భవనాలకు తరలించి, అక్కడి నుంచే ప్రజలకు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఫర్నిచర్ ఏర్పాటు పనులను వేగంగా పూర్తిచేయాలని సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. త్వరలోనే ఈ నూతన కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని సేవలు అందేలా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏదుల తహసీల్దార్ మల్లికార్జున్, రేవల్లి తహసీల్దార్ సరస్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా భవన్ లో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేత

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్

నాగర్ కర్నూల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి, ముస్లింల అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు.





గురువారం అచ్చంపేట ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో రంజాన్ మాసం పండుగ సందర్భంగా... ప్రభుత్వ పరంగా అందజేసే ముస్లిం రంజాన్ తోఫాలను ముస్లిం మహిళలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈరోజు ప్రజాభవన్లో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా రూపంలో మహిళలకు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఇచ్చే రంజాన్ తోఫాలను ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందజేయాలని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకురాలు శారదమ్మ, రంగాపూర్ దర్గా చైర్మన్ రఫీక్, ముస్లిం నాయకులు మూవీజ్, ఎండి సాదిక్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

చిన్నంబావి, మార్చి 20 (ప్రజాజ్యోతి)
చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన "రంజాన్ తోఫా" కిట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ముస్లిం సోదర సోదరీమణు లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే రంజాన్




తోఫా తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఉపవాసాలతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు ఈ కిట్లు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్యాతూరు రాముడు, పెద్ద నరసింహ, సుధాకర్ నాయుడు, కుమ్మరి బుచ్చన్న, ఎస్. వెంకటస్వామి, బత్తుల నారాయణ, పెద్ద గాలెన్న, డీలర్ వెంకటయ్య, కుర్మయ్య, శివుడు, మార్కం మల్లయ్య, పాతిమా, శాలిమియా, ఖజాపాషా, ఖలీల్, చిన్న భాష, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై రంజాన్ తోఫా కిట్లను స్వీకరించారు.

# నల్లమల్ల వాసికి... "శంకర రత్న" పురస్కారం అందజేత

- అమెరికాలో ప్రముఖ సామాజిక సేవకుడికా గుర్తింపు
- న్యూ జెర్సీలో అవార్డు అందుకున్న వైనం
- రెండు మిలియన్ డాలర్ల నిధులు సేకరణ విశేషం

నాగర్ కర్నూల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామానికి చెందిన నల్లమల్ల వాసి బాల కిష్ట రెడ్డి ఇందుర్తి ఇందుర్తి నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామానికి చెందిన నల్లమల్ల వాసి బాలకిష్ట రెడ్డికి ఆయన అమెరికా భారతదేశంలో చేసిన సామాజిక సేవలకు న్యూ జెర్సీ శంకర రత్న పురస్కారం లభించడం జరిగింది. ఇదిలా ఉండగా జేఎన్టీయూ హైదరాబాదులో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, టెక్సాస్ లో కంప్యూటర్ సైన్స్ మాస్టర్ చేసిన ఆయన 1992లో అట్లాంటాలో స్థిరపడి 2004 నుంచి భారతీయ సమాజానికి సేవలందిస్తూ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంట అప్నా ఫౌండేషన్ శంకర నేత్రాలయ యూఎస్ఏ సంస్థలకు అధ్యక్షుడిగా సేవలందిస్తూ.. విస్తరణలో కీలక పాత్ర పోషించడం విశేషంగా భావించవచ్చు. అదేవిధంగా 2016లో సమస్తలో చేరి 2018లో అధ్యక్షుడిగా బాధ్యతలు సేకరించారు. అనంతరం సమస్తను ఏడు నుండి 29 శాఖలకు విస్తరింప చేయడంలో కీలక బాధ్యతలు చేపట్టారు. 2025 సంవత్సరంలో ఆయన ఆధ్వర్యంలో రెండు మిలియన్ డాలర్ల నిధులు సేకరించారు. గ్రామీణ ప్రాంతాల కోసం మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ఏర్పాటు:
శంకర నేత్రాలయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రెండు మిలియన్ డాలర్ల నిధులు సేకరించి, గ్రామీణ ప్రాంతాల కోసం మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ కార్యక్రమం క్రింద హైదరాబాద్ పుట్టపర్తి ఎట్టాయాపురం ప్రాంతాల్లో మూడు యూనిట్లను ఏర్పాటు చేసి, కంటి చూపు పునరుద్ధరణలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. కంటి సమస్యలతో




బాధపడుతున్న వారికి నిధులు సేకరణలో విశేషా కృషికి గాను న్యూ జెర్సీలో శంకర రత్న పురస్కారం అందుకోవడం అభినందనీయమని నల్లమల్ల ప్రాంతానికి చెందిన ప్రముఖులు, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి సోదరులు హర్షం వ్యక్తం చేశారు.
బాల కిష్ట రెడ్డి ఇందుర్తి కుటుంబ నేపథ్యం:
నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామానికి చెందిన కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సోదరుడు తెలంగాణ ప్రభుత్వంలో ప్రముఖ అధికారి గణపతి రెడ్డి తమ్ముళ్లలో చిన్న వాడైన బాలకిష్ట రెడ్డీ ఇందుర్తి..
తమకు సమాజ సేవలో కుటుంబ సభ్యులతో పాటు సహచరులు వాలంటరీల సహకారమే తమ ఎదుగుదలకు నిదర్శనమని ఆయన ఈ సందర్భంగా ఈ సందర్భంగాపేర్కొన్నారు. ఈ పురస్కారంతో తెలంగాణ రాష్ట్రంలోని యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు తెలంగాణ రాష్ట్రంలోని వక్తలు, మేధావులు సీనియర్ సిటిజన్స్ అభినందించారు.

# విధుల్లో నిర్లక్ష్యం అసహ్యం-9 మందికి షోకాజ్ నోటీసులు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని,అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.శుక్రవారం ఐజ పీహెచ్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లో సరైన సంతకాలు చేయక పోవడం,లీవ్ లెటర్ ఇవ్వకుండా గైర్హాజరు కావడం,సంతకం పెట్టి విధులు నిర్వర్తించకుండా వెళ్లిపోవడం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు 9మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయిని ఫోన్లో ఆదేశించారు.అలాగే ఒకరిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఓపీ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్,ప్రతి రోజు వందకు పైగా రోగులు వస్తున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఎన్సీడీ,ఎర్లీ డేట్ ఆఫ్ డెలివరీ తదితర రిజిస్టర్లను పరిశీలించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎక్కువ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని,సబ్ సెంటర్లలో కూడా అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మందుల స్టోర్ను పరిశీలించి మెడికల్ కిట్ల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసి,వార్డులు,భవనాల్లో ఉన్న పాత సామాన్లను వారం రోజుల్లో తొలగించాలని ఆదేశించారు.అనంతరం ఐజ పట్టణంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్,స్టాక్ రిజిస్టర్,ధరల పట్టికను పరిశీలించారు.రైతులు కొత్త దున రైతు వేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే ఐజలోని లక్ష్మీ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీని సందర్శించి,గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రకారం వంటలు చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.
డార్మెటరీ మరమ్మత్తుల కారణంగా విద్యార్థులకు





యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.రైతు భరోసా దరఖాస్తులకు ఈ నెల 25 చివరి తేదీ కావడంతో అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడనున్నం విధానంపై సమీక్షించారు.ఓటీపీ ఆధారిత బుకింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.విని యోగదారులకు అవసరమైన సమాచారం అందించేందుకు హెల్ప్డెస్క్లు ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు.చివరగా ఐజ కేజీబీవీని సందర్శించిన కలెక్టర్,వంటగదిలో తయారు చేసిన ఆహారాన్ని పరిశీలించారు.మెనూ ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని,అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి,వారికి అందుతున్న ఆహారం,సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశ వర్కర్లు

-ఆశ వర్కర్లకు 18000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని మంత్రి ఇంటి ముందు ధర్నా

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 20 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశావర్కర్లు నిర్వహిస్తున్న ధర్నా శిబిర్యాలకు వచ్చి కనీస వేతనం 26,000 ఉండాలని తమతో పాటు డిమాండ్ చేయడమే కాకుండా ఆశ వర్కర్లకు 18 వేల రూపాయలు అమలు చేస్తామని వారి మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆశ వర్కర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. శుక్రవారం జరుగుతున్న ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల లోనైన ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పిక్స్డ్ వేతనంగా నిర్ణయించాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ ఎం కు సరిపడి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 20న మంత్రుల ఇండ్ల ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు యువజనుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించి ఇంటి ముందు ధర్నా చేపట్టారు.
ఆశావర్కర్లు మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ పోలీసులు ఆశ వర్కర్లను అడ్డగించేందుకు మంత్రి ఇంటికి వెళ్లే రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేయగా ఆర్ఎంబి గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన సిఐటియు నాయకులు ఆశవర్కర్లు బారికేట్లను, పోలీసులను తోచుకొని వెళ్లి మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించి ఇంటి ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు,సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు



28 వేల మంది ఆశవర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు అయితే వీరి సంక్షేమాన్ని కాపాడడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశావర్కర్లకు కనీస వేతనం 26,000 ఉండాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు చేపట్టినటువంటి ధర్నా శిబిరాలకు వచ్చి తమతో పాటు డిమాండ్ చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో అసెంబ్లీ ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు 18,000 ఇస్తామని చెప్పి గద్దెనకి రెండు సంవత్సరాలు గడుస్తున్నావా కూడా ఆశా వర్కర్ల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు.
ఫిబ్రవరి నెల పరితోషకాలు వెంటనే చెల్లించి ఆశలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 రూపాయలు పారితోషికాలు వెంటనే అమలు చేయాలని,2021 జులై నుండి



పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి మరియు ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం మంత్రి శ్రీహరి పిఏకు అందజేశారు.
ఇట్టి ధర్నా కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి,మిస్కింగ్ మహబూబ్ నగర్ ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, సిఐటియు జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, గోవింద్ రాజ్,బలరాం,నరహరి,వనపర్తి జిల్లా సిఐటియు నాయకులు నిక్సన్ ఎస్ రాజు,మహబూబ్ నగర్ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు సావిత్రి, నారాయణ పేట,మహబూబ్ నగర్,వనపర్తి జిల్లాల ఆశ యూనియన్ నాయకులు కార్యకర్తలు గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ, సుజాత, లక్ష్మి, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, ఫర్జన బేగం ఆశావర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనపర్తిలో రైస్ మిల్లర్పై రెవెన్యూ రికవరీ చర్యలు

- బకాయిలు ఎగ్గొట్టిన మిల్లర్... రూ.6.06 కోట్ల ఆస్తుల జప్తు

వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి):
వనపర్తి మండలం నాచపల్లి గ్రామానికి చెందిన రిలిక్ ఆగ్రో ఇండస్ట్రీస్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్లర్పై ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టం





కింద కఠిన చర్యలు చేపట్టింది. రబీ 2022–23 సీజన్కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం నిల్వలను స్వప్రయోజనాలకు వినియోగించుకుని, భారీ మొత్తంలో బకాయిలు చెల్లించకుండా తప్పించుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం కేటాయించిన 15,678.640 మెట్రిక్ టన్నుల ధాన్యానికి బదులుగా మిల్లర్ 10,661.475 మెట్రిక్ టన్నుల బియ్యం మర ఆడించి ఇవ్వాల్సి ఉండగా, కేవలం 1,089.288 మెట్రిక్ టన్నుల బియ్యమే ప్రభుత్వానికి అందించారు. మిగిలిన ధాన్యం 14,076.746 మెట్రిక్ టన్నులు మిల్లులో ఉండాల్సి ఉండగా, కేవలం 3,563.760 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ ధాన్యంపై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 163/2024 నమోదు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం 10,310.091 మెట్రిక్ టన్నుల వడ్ల బకాయిలకు సంబంధించి సుమారు రూ.31 కోట్లు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, మిల్లర్ చెల్లింపులు చేయకుండా తప్పించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో, మిల్లర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే కోర్టు నుండి ఎలాంటి అనుకూల ఆదేశాలు రాకపోయినా, "కేసు కోర్టులో ఉంది" అనే నెపంతో చెల్లింపులు నిలిపివేశారు. రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రులు బకాయిలు వెంటనే చెల్లించాలని ఆదేశించినప్పటికీ, మిల్లర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వనపర్తి తహసీల్దార్, సంబంధిత శాఖల జిల్లా అధికారుల సమక్షంలో మిల్లును సందర్శించి పంచనామా నిర్వహించారు. రెవెన్యూ రికవరీ చట్టం కింద మిల్లులోని చరాస్తులను గుర్తించి జప్తు చేశారు. జప్తు చేసిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. 3 అశోక్ లేలాండ్14 టైర్ల లారీలు, 2 టాటా 12 టైర్ల లారీలు,1 అశోక్ లేలాండ్ డీసీఎం వాహనం,1 టాటా ఏస్ వాహనం,1 ట్రాక్టర్, బాయిల్డ్ రైస్ (సుమారు 1.5 ఆకులు), 3 వైట్నర్స్, 2 సిల్కీ యంత్రాలు, 1 సార్టెక్స్ మెషిన్, ఎఫ్ ఆర్ కె బ్లెండింగ్ మెషిన్, బాయిలర్ & మిల్ మెషినరీ, కంప్యూటర్, ప్రింటర్ జప్తు చేసిన చరాస్తుల మొత్తం విలువ సుమారు రూ.6.06 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. జప్తు చేసిన ఆస్తులను ప్రభుత్వ ఖజానాకు జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఫ్రైడే–డ్రైడే యథావిధిగా

చిన్నంబావి, మార్చి 20: (ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం "ఫ్రైడే–డ్రైడే" కార్యక్రమం యథావిధిగా నిర్వహించారు. హాస్టల్



వర్కర్లు, విద్యార్థులు కలిసి ప్రాంగణం మరియు పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సెస్సీ పరీక్షల్లో ఇప్పటివరకు జరిగిన రెండు పరీక్షలను బాగా రాసిన విద్యార్థులను అభినందించారు. మిగతా పరీక్షలను కూడా ఇదే ఉత్సాహంతో రాయాలని సూచించారు.విద్య అనేది అనంత అవకాశాలకు తలుపులు తెరచే తాళం చెవి వంటిదని, దీని ప్రాముఖ్యతను గుర్తుంచుకుంటే లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, వర్కర్లు నరేష్, గోవిందు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కార్యాలయాన్ని ముట్టడి చేసిన ఆశ వర్కర్లు

కొల్లాపూర్ మార్చి 20 ప్రజా జ్యోతి
తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లకు నెలకు 18 వేలకు ఫిక్స్డ్ వేతనం ను ఇవ్వాలని కొల్లాపూర్ మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయాన్ని పుట్టడి చేసిన ఆశ వర్కర్స్, ఈ మేరకు అసెంబ్లీ సమావేశాలలో తీర్మానాలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు శుక్రవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని కొల్లాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఇల్లు క్యాంపు కార్యాలయము ను సిఐటియు నేతల ఆధ్వర్యం లో ముట్టడి చేశారు.



## ఏఎంసి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

### పశు సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలి
### పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

పరకాల, మార్చి 20, (ప్రజా జ్యోతి): పరకాల మండలం పోచారం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రైతులకు వ్యవసాయంతో పాటు పశువులు కూడా ఎంతో కీలకం రైతుల ఎదుగుదలకు కారణమైన



పశువులకు వైద్యసేవలు అందించటం చాలా సంతోషాన్నించిదని చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు. అనంతరం పశువులకు మందులు టీకాలు వైద్యులతో వేయించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మార్కెట్



సూపర్వైజర్ వేణు గోపాల్ , గ్రామ సర్పంచ్ పెంతల మధుకర్, ఉపసర్పంచ్ కొలపాక చందు,డాక్టర్స్ వినయ్,శ్రీరామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బుడిమే రాజయ్య, పెండ్యాలకుమారస్వామి, దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలపై బీజేపీ ధ్వజం

### హనుమకొండలో భారీ ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 20, (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో హనుమకొండలో భారీ ర్యాలీ





నిర్వహించారు. అదాలత్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని, ఉద్యోగులు, పెన్షన్ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కేంద్ర పథకాలను అమలు చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగియనున్న నమోదు గడువు

### వెంటనే నమోదు చేసుకోండి
### పూర్వ విద్యార్థులకు ఈ.వి. శ్రీనివాస్ రావు పిలుపు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 20, (ప్రజా జ్యోతి): వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలను ఈ నెల 29న ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. సుమారు 70 సంవత్సరాల పూర్వ విద్యార్థులు పాల్గొనే ఆత్మీయ సమ్మేళనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొనదలచిన పూర్వ విద్యార్థులందరూ ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రూ.1,000 రిజిస్ట్రేషన్ ఫీజును సంఘం బ్యాంక్ ఖాతాలో జమ చేసి, తమ వివరాలను నిర్వాహక కమిటీకి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో హాజరయ్యే వారి సంఖ్యను అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయడానికి ముందస్తు నమోదు అవసరమని తెలిపారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 22 వరకు మాత్రమే నిర్ణయించినట్లు వెల్లడించారు.గడువు మరో రెండు రోజుల్లో ముగియనున్నందున, ఇప్పటివరకు నమోదు చేసుకోని పూర్వ విద్యార్థులందరూ వెంటనే తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# కట్టు కాలువ గండి కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గండి!

**22 లక్షల పనికి ఒక్క వర్షమే చాలు.. నాణ్యత ఎక్కడ..?**

**పంటలు ఎండిపోతున్నా.. అధికారులకు కదలికలే లేవు!**

**రైతులే గండి పూడ్చితే.. ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుంది..?**

**నీళ్లు వృథా.. రైతు కష్టం నాశనం.. బాధ్యత ఎవరిది..?**

**కాలువను అడ్డుకున్న వారిపై చర్యలు ఎక్కడ..? లేక ఆశ్రయం ఉందా..?**

**ఎమ్మెల్యే జోక్యం కోరుతున్న రైతులు.. వెంటనే చర్యలు కావాలి!**







పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల కేంద్రంలో నిర్మించిన కట్టు కాలువ ప్రస్తుతం రైతులకు ఆశగా కాకుండా ఆందోళనగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 జూన్‌లో ప్రారంభించిన ఈ కట్టు కాలువ పనులు, కల్వెద గ్రామంలోని ఆవకుంటకు నీరు చేరే విధంగా దాదాపు ₹22 లక్షల వ్యయంతో నిర్మించబడింది. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా అవ్వగారి చెరువు నుండి వచ్చే మత్తడి నీటిని వృథా కాకుండా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ & బి రోడ్డుదగ్గర కాలువ తెగిపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. గండి పడిన కాలువను ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి వరి పంట వేసిన రైతులు ప్రస్తుతం పొట్టదశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి ఈ కాలువపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి కొరతతో ఎండిపోతున్న పొలాలను కాపాడేందుకు రైతులు స్వయంగా ఇసుక బస్తాలతో గండి పూడ్చే ప్రయత్నం చేశారు. కానీ, కాలువ తన పొలంలో ఉందని చెప్పుకుంటూ ఓ వ్యక్తి రైతులను అడ్డుకోవడంతో పాటు, వారు వేసిన బస్తాలను రెండుసార్లు తొలగించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. అంతేకాకుండా, కాలువలో ఏర్పాటు చేసిన మోటార్ వైర్లను కూడా కట్ చేయడం రైతుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. మా పంటలు ఎండిపోతున్నాయి...
నీళ్లు ఇవ్వకుండా వృథాగా వదిలేస్తున్నారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గండి పూడ్చి, కాలువ ద్వారా నీరు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. గతంలో ఎస్సారెస్పీ కాల్వ ద్వారా కొంకపాక, చౌటపల్లి, వడ్లకొండ గ్రామాల చెరువులు నిండటంతో బొందివాగు పారుతూ రైతులకు ఎంతో ఉపశమనం కలిగిందని వారు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే విధంగా చెరువులు నింపి, బొందివాగు ప్రవాహం పునరుద్ధరించాలనీ, రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.

# మున్సిపల్ బడ్జెట్ సమావేశం

### ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకవర్గం
### ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ఎన్. రవి

పరకాల, మార్చి 20, (ప్రజా జ్యోతి): పరకాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం పరకాల 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక అంచనా బడ్జెట్‌ను కమిషనర్ అంజయ్య ప్రవేశ పెట్టగా, పాలకవర్గ సభ్యులు చర్చించి ఆమోదించారు. సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఆదాయ వనరులను పరిగణలోకి తీసుకొని బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు తగిన కేటాయింపులు చేసినట్లు వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాస్తవ ఆదాయం–ఖర్చులను ఆధారంగా చేసుకొని బడ్జెట్ రూపొందించబడినదని తెలిపారు. ఈ బడ్జెట్ పట్టణ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని, కౌన్సిలర్లు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఏకు దివ్య విద్యాసాగర్, పాలకవర్గ సభ్యులు, కార్యాలయ విభాగాధిపతులు పాల్గొన్నారు.





# నవోదయ ఫలితాల్లో 'టాపర్‌మౌంట్' విద్యార్థుల ప్రభంజనం

–జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన రిత్విక్ సాయి

నర్సంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి) విద్యార్థుల ప్రతిభపై చైర్మన్ దొంగల స్వామి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో టాపర్‌మౌంట్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. అకాడమీకి చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులతో మెరిశారని సంస్థ చైర్మన్ దొంగల స్వామి యాదవ్



తెలిపారు. అకాడమీ విద్యార్థి కోరి రిత్విక్ సాయి 96.25 మార్కులతో జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించి సంస్థ కీర్తిని చాటాడు. అలాగే ప్రజ్ఞాపురం శ్రేమాన్ 95.00 మార్కులతో జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వీరితో పాటు సాంబరాజు రిత్విక్ (92.50 మార్కులు - 39వ ర్యాంకు),నర్ర హర్షిత్ (90.00 మార్కులు -74వ ర్యాంకు), చెన్నూరి రాహుల్ (88.75 మార్కులు -113వ ర్యాంకు) సాధించి విజేతలుగా నిలిచారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అకాడమీ డైరెక్టర్లు దొంగల స్వామి యాదవ్, రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్ యాదవ్, బజ్జి శోభన్,వెల్పుల నాగరాజు, బండి ఉమ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు ప్రారంభం

### ఆస్థాన సిద్ధాంతి అయినవోలు రాధాకృష్ణ శర్మ చేత పంచాంగ శ్రవణం

హనుమకొండ మార్చి 20(ప్రజా జ్యోతి)



చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని పరమ పావన పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని వసంత నవరాత్రులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించి సుందరంగా అలంకరించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, దేవస్థాన చైర్మన్ మరియు ధర్మకర్తలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పసుపు రంగు చామంతి పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరిరామేశ్వరరావు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, శ్రీధర్ రావు తదితరులుపాల్గొన్నారు.సాయంత్రం ఏడు గంటలకు దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి





అయినవోలు రాధాకృష్ణ శర్మ చేత పంచాంగ శ్రవణం నిర్వహించగా, అనేకమంది భక్తులు పాల్గొన్నారు.రామల సునీత,కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వాగ్ జాయికి పూజలు

పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో



గురువారం స్థానిక గిరిజనులు వాగ్ జాయి మాతాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ప్రతి ఏటా ఉగాది పర్వదినం సందర్భంగా వాగ్ జాయి మాతాకు తండా వాసులు భక్తి శ్రద్ధలతో పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పాడి పంటలు బాగా పండాలని, పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించమని వేడుకున్నారు. అనంతరం వాగ్ జాయి మాతాకు నెయ్యి, బెల్లం అన్నంతో తయారు చేసిన నైవేద్యంను చెల్లించి చల్లంగా చూడమని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు ఇస్లావత్ లాక్య, అనిల్, రవీందర్, రాంచందర్, నరేష్, ధానమ్మ, లాలమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ గ్రంథాలయాలకు నూతన ఊపిరి... సేవలకు అవార్డు వరం!

### విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారంకు ఝాన్సీ రాజిరెడ్డి ఎంపిక

### 23న రవీంద్ర భారతిలో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం

తుంగతుర్తి, మార్చి 20,(ప్రజా జ్యోతి):



గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ గ్రంథాలయం కు విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం లభించింది. గ్రామీణ ప్రజల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ ప్రాంతా గ్రంథాలయాల ఆధునీకరణ, కొత్త పుస్తకాల సేకరణ, పాఠకులకు సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచారు. ఈ కృషిని గుర్తించిన విపంచి ఫౌండేషన్ ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారానికి దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి నీ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది.ఈ సందర్భంగా గ్రామస్థులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, మరింత అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రత్యేక వైద్య శిబిరం

మునగాల, మార్చి 19 (ప్రజా జ్యోతి): ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా హెల్త్ మిషన్ 99 కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి, తదుపరి చికిత్సల కోసం వైద్యులు సూచనలు అందించారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, నియమిత వ్యాయామం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవీందర్, వైద్యుల బృందం, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పోస్తున్న చెరువులో ప్రత్యేక పూజలు

### సర్పంచ్ భూమండ జయమ్మ శ్రీనివాస్

ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలోని చెరువు అలుగు పోయడంతో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వంగల నికిత మహేందర్ శుక్రవారం ప్రత్యేక పూజలు



నిర్వహించి గంగమ్మకు కొబ్బరికాయ కొట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అడుగంటుతున్న భూగర్భ జలాల వల్ల రైతులు తీవ్రంగా నీటి ఎద్దడి ఎదుర్కొన్న సందర్భంలో చెరువును నింపి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, వార్డు సభ్యులు జూకంటి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య తల్లి రాజ మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, కంతి బాలరాజు, బిక్షపతి, పార్టీ నాయకులు పుట్టల స్వామి, మల్లయ్య, శ్రీనివాస్, రాములు దశరథ, స్వామి, శ్రీనివాస్, ప్రకాష్ ,చంద్రశేఖర్, శ్రీశైలం, శ్రీను ,గణేష్ ,మహేందర్, కళ్యాణ్ ,కృష్ణ ,మల్లేష్



# పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం....**

**త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తాం**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

చిట్యాల మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటి ద్వారా గృహవసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం గుండ్రాంపల్లి, పెదకాపర్తి గ్రామాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కుని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పేదలకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను చేయించివారి ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గానికి తొలి విడతన 3,500 ఇండ్లు మంజూరు కాగా, అందులో 300కి పైగా ఇళ్లను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. గుండ్రంపల్లి, పెదకాపర్తి గ్రామాల్లో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించడం ఆనందదాయకమని, రాష్ట్రంలో తొలి విడత నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లను





ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో రెండో విడత ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా కలెక్టర్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల్లో ఇల్లు లేని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమకు అందించిన ఇందిరమ్మ ఇళ్లతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో 6,409 ఇందిరమ్మ గృహా ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఉగాది రోజు నుండి వచ్చే రెండు, మూడు రోజుల్లో 2281 గృహప్రవేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గం లోనే 348 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి , హౌసింగ్ డిఇ అబ్దుల్ వాజిద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పాటి నర్సిరెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రీతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోనీ ఆంజనేయులు గౌడ్, గుండెబోయిన సైదులు, సర్పంచులు లక్ష్మీ ప్రసన్న నరసింహ గౌడ్, ఆవుల సుందర్, కట్ట ఆశయ్య, నాయకులు బి విజేయి,అంతటి నరసింహ గౌడ్, వెల్మెట్ ఉపసర్పంచ్ అంతటి సత్తయ్య గౌడ్, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కార్యదర్శిలు కృష్ణయ్య, గౌతం రెడ్డి, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ – భక్తి, నియమం, సహనానికి ప్రతీక

ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే పవిత్రమైన మాసం



రంజాన్. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెలగా ఉండే ఈ మాసం ఆధ్యాత్మిక శుద్ధి, నియమం, సహనం, దానధర్మాల ప్రతీకగా నిలుస్తుంది. రంజాన్ నెల ప్రారంభం చంద్రదర్శనంతో మొదలవుతుంది. ఈ పవిత్ర కాలంలో ముస్లింలు ఉదయం సూర్యోదయం ముందు 'సహూర్' తీసుకుని, సాయంత్రం సూర్యాస్తమయం తరువాత 'ఇఫ్తార్'తో ఉపవాసాన్ని విరమిస్తారు. రోజంతా ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం ఉండటం ద్వారా మనస్సును నియంత్రించుకోవడం, పాపాలను దూరం పెట్టడం లక్ష్యంగా ఉంటుంది.

### భక్తి భావంతో ప్రార్థనలు

రంజాన్ మాసంలో ముస్లింలు ఐదు వేళలా నమాజ్ చేయడంతో పాటు ప్రత్యేకంగా రాత్రిపూట 'తరావీహ్' ప్రార్థనలు నిర్వహిస్తారు. మసీదులు భక్తులతో కళకళలాడుతాయి. ఖురాన్ పారాయణం ఈ కాలంలో ప్రత్యేక ప్రాముఖ్యత పొందుతుంది.

### దానధర్మాల ప్రాధాన్యం

ఈ నెలలో 'జకాత్' మరియు 'ఫిత్రా' వంటి దానాలు చేయడం తప్పనిసరిగా భావిస్తారు. పేదలకు సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా సమాజంలో సమానత్వం పెంపొందుతుంది. రంజాన్ మనిషిలో మనుష్యతను, పరస్పర ప్రేమను పెంచే పండుగగా నిలుస్తుంది.

### ఇఫ్తార్ వేడుకలు

సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఖర్జూరాలు, పండ్లు, హలీం వంటి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఉపవాస విరమణ చేయడం ద్వారా ఆనందాన్ని పంచుకుంటారు.

### ఈద్–ఉల్–ఫిత్ర్‌తో ముగింపు

రంజాన్ నెల ముగింపును సూచిస్తూ 'ఈద్–ఉల్–ఫిత్ర్' పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేసి, కొత్త బట్టలు ధరించి, స్వీట్లు పంచుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తారు.

### సందేశం

రంజాన్ మాసం మనకు నియమం, సహనం, పరస్పర గౌరవం, దయ అనే విలువలను నేర్పుతుంది. మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పండుగలోని సందేశాన్ని గ్రహించి, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి. "ఉపవాసం శరీరానికి మాత్రమే కాదు, మనసుకు కూడా శుద్ధి" – ఇదే రంజాన్

రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాజ్యోతి విలేకరి
చింతల నర్సయ్య మోత్కూర్
9182434167

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికుల గళం "23న ధర్నా"

భూదాన్ పోచంపల్లి, (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4



లేబర్ కోడ్‌లు కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ పేర్కొన్నారు. ఈ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మార్చ్ 23న హైదరాబాద్‌లో లేబర్ కమిషనరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాకు సంబంధించి పోచంపల్లిలో హమాలీ కార్మికులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించి, పని గంటలను పెంచే ప్రమాదం ఉందని, యూనియన్ స్వేచ్ఛను పరిమితం చేస్తాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు తంగెళ్ళ సత్తయ్య, సైదుగాని అచ్చయ్య, రావుల చెన్నయ్య, చింతల లక్ష్మయ్య, సైదులు గాని ఎల్లయ్య, మైల వెంకటేశం, రావుల పోచయ్య, గుణముని నరసింహ, చెక్క శీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## కోర్టు పని దినాల క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, మార్చి 20,( ప్రజాజ్యోతి ): తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కోర్టు సముదాయాల ఆవరణలో ఆల్



ఇండియా లాయర్స్ యూనియన్ ముద్రించిన న్యాయవాదుల కోర్టు పని దినాల మినీ క్యాలెండర్ను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేతి సత్యనారాయణ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి.పరమేష్, ఎం డి ఇబ్రహీంలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాయికుమార్, కుమార్ రెడ్డి, రవి నాయక్, ఉమా శంకర్, వెంకట్ రెడ్డి, పద్మయ్య, కంది శీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బెజ్జం సాయి

దామరచర్ల , మార్చి 20,( ప్రజాజ్యోతి ): జిల్లా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలును పర్యవేక్షించే జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా



దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సాయి( సైదులు ) ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బెజ్జం సాయి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని, అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీ సభ్యులతో కలిసి ప్రయత్నిస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవెర్చేందుకు కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషిచేసిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నాంపల్లి,మార్చి,20(ప్రజా జ్యోతి): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంత్రుల నివాసాల




ముట్టడికి వెళ్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయడంపై ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మండిపడ్డారు. వర్కర్లు నిరంతరం శ్రమిస్తున్న వారి జీవితాల్లో వెలుగులు మాత్రం రావట్లేదని ఆయన అన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి న్యాయపరమైన కోర్కెలు తీర్చాలన్నారు. మంత్రుల నివాస ముట్టడికి వెళుతున్న ఆశ వర్కర్లని, సిఐటియు నాయకులని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన అన్నారు.

### విద్యార్థులతో కలసి
## భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 20. (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆపై కేజీబీవీ (కేజీబీవీ) విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. శుక్రవారం మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందులో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డీఈవో రాజు, డిపిఓ మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## మద్నూర్ గ్రామ రక్షణకు 'నిఘా' కవచం

– గ్రామ పంచాయతీ పాలకవర్గం
ప్రజల భాగస్వామ్యంతో 8 సీసీ కెమెరాల ఏర్పాటు!
– సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ మోహన్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 20. (ప్రజాజ్యోతి)** మద్నూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజల స్వచ్ఛంద సహకారంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా ఏర్పాటు చేసిన 08 అత్యాధునిక సీసీ కెమెరాలను మద్నూర్ ఎస్ఐ ఏ. మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత సమర్థవంతమైన ఆయుధాలని తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామంలో 24 గంటల పాటు నిరంతర నిఘా ఉంచడం ద్వారా నేరగాళ్లలో భయం కలుగుతుందని, అలాగే ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను వేగంగా గుర్తించి పట్టుకోవడంలో పోలీసులకు ఇవి ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మద్నూర్ ప్రధాన రహదారిని కవర్ చేసే విధంగా 2 కెమెరాలు అమర్చడం ద్వారా అనుమానాస్పద వాహనాలు మరియు వ్యక్తుల కదలికలను నిశితంగా గమనించవచ్చని ఎస్ఐ వివరించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు మరియు పంచాయతీ పాలకవర్గం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలు మరియు పోలీసులు సమన్వయంతో పనిచేస్తేనే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చొరవ చూపిన మద్నూర్ గ్రామ ప్రజలను, పాలకవర్గాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని ప్రతి గ్రామం సీసీ నిఘా నీడలోకి రావాలని, తద్వారా పటిష్టమైన భద్రతా వలయాన్ని నిర్మించవచ్చని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మద్నూర్ పోలీస్ సిబ్బంది మరియు మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉష సంతోష్, పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కమ్మర్‌పల్లి పద్మశాలి
## సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**కమ్మర్‌పల్లి మార్చ్ 20,ప్రజా జ్యోతి.** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ని పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చింత శ్రీనివాస్,, ఉపాధ్యక్షులుగా బొడ్డు గణేష్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరి వినోద్ , కోశాధికారి గా చిలివేరి వేణు గోపాల్ ,కార్యవర్గ సభ్యులుగా శ్రీమల్లగంగాధర్,చింత శ్రీనివాస్ దుబాయ్, అడిచర్ల రాజు, గుడ్ల నవీన్, రాపల్లి ఉదయ్, సురకంటి నరేష్, రేగుంట సాయిరాం, గట్టు శంకర్, చింత గణేష్, కాటుకం రాజు, కరేగావ్ రమేష్, బొద్దుల రాజేష్,దైవశెట్టిగా పోతు అర్జున్, చిలివేరి దేవేందర్, సలహాదారులు గా చింత హన్మంత్, భోగ రామస్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. అంతకుముందు సంఘ భవనంలో పద్మశాలీల కులదైవమైన మార్కండేయ పూజను ఘనంగా నిర్వహించి, సభ్యులు ఉగాది పచ్చడిని స్వీకరించారు. 2025–26 సంవత్సరానికి గాను సంఘ జమ, ఖర్చులను పరిశీలించారు. అనంతరం పద్మశాలి అమ్మాయి డాక్టర్ చింత స్వాతి ని సంఘముసభ్యులు సన్మానిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉప్లూర్ పద్మశాలి
## సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**కమ్మర్‌పల్లి మార్చ్ 20,ప్రజా జ్యోతి.** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్లూర్ లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నందగిరి శ్రీధర్ ఉపాధ్యక్షులుగా పోతు నాగరాజ్, కోశాధికారి గా అడిచర్ల అరవింద్, కార్యవర్గ సభ్యులుగా దాసరి రవి, అడిచర్ల అరుణ్ ల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. అంతకుముందు సంఘ భవనంలో పద్మశాలీల కులదైవమైన మార్కండేయ పూజను ఘనంగా నిర్వహించి, సభ్యులు ఉగాది పచ్చడిని స్వీకరించారు. 2025–26 సంవత్సరానికి గాను సంఘ జమ, ఖర్చులను పరిశీలించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ పోలీస్ స్టేషన్‌లో
## ఘనంగా 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ.
- ఉగాది పచ్చడి రుచుల సమ్మేళనమే కాదు.. మన సంస్కృతికి ప్రతీక
- పోలీస్ స్టేషన్‌లో ఆధ్యాత్మిక వాతావరణం: పంచాంగ శ్రవణంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ
- జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 20. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన సంవత్సర పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. అనంతరం విచ్చేసిన వారందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఉగాది పచ్చడి అంటే కేవలం ఆరు రుచుల సమ్మేళనం మాత్రమే కాదని, అది మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పదనానికి ప్రతీక అని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, వివిధ అనుభవాలను సమానంగా స్వీకరించాలని ఉగాది పచ్చడి మనకు గుర్తు చేస్తుందని వివరించారు. మన గొప్ప సాంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని స్ఫూర్తిగా తీసుకుని ఈ నూతన సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ మనస్ఫూర్తిగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.గత సంవత్సర కాలంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు అందించిన సహకారాన్ని ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. "కామారెడ్డి పోలీసులు ఎప్పుడూ ప్రజలతోనే ఉంటారు. ప్రజల సంతోషాలను పంచుకోవడమే కాకుండా, కష్టకాలంలో కూడా వారికి వెన్నుముకగా నిలుస్తాం" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డిటౌన్ ఎస్హెచ్ఓ నరహరి, రూరల్ సీఐ రామన్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం విచ్చేసిన వారందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

## వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ



**రాజంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో వెనుకబడిన, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ నలుగురు లబ్ధిదారులను గుర్తించి వారికి వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె మానేవ్వ, తిరుమనపల్లి సంఘ గౌడ్, వడ్ల తులసీదాస్, మహమ్మద్ సలీంలకు సహాయ పరికరాలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు స్వయం చలనం సాధించి దైనందిన జీవితంలో కొంత ఉపశమనం పొందుతారని నిర్వాహకులు తెలిపారు. ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ బలహీన వర్గాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీఎం రాజారెడ్డి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ, 8వ వార్డు సభ్యుడు దాగ్గారి నరేష్, సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి చేపూరి లత, కోశాధికారి కొనకాలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలో శుక్రవారం గ్రామ సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ రోజాబాబు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని,ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ ప్రభాకర్ చారీ,ఉపసర్పంచ్ రవికుమార్ గ్రామా పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పరాభవ ఓం శ్రీ పద్మశాలి
## సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**కమ్మర్‌పల్లి మార్చ్ 19,ప్రజా జ్యోతి.** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్లూర్ లో ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం చిట్టి పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జిందం మహేష్, ఉపాధ్యక్షులుగా పెంబర్తి నరేష్ కుమార్, కార్యదర్శిగా అంగరి రమేష్, కార్యవర్గ సభ్యులుగా జిందం శ్రీనివాస్, నాగుల ప్రసాద్, దైవశెట్టిగా ద్యావరశెట్టి తిరుపతి లను చిట్టి పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. అంతకుముందు సంఘ భవనంలో పద్మశాలీల కులదైవమైన మార్కండేయ పూజను ఘనంగా నిర్వహించి, సభ్యులు ఉగాది పచ్చడిని స్వీకరించారు. 2025–26 సంవత్సరానికి గాను సంఘ జమ, ఖర్చులను పరిశీలించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యెనుగందుల శశిధర్, సంఘం సీనియర్ సభ్యులు జిందం మల్లేష్, ఎనుగందుల జనార్ధన్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్లూర్ లో ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం చిట్టి పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జిందం మహేష్, ఉపాధ్యక్షులుగా పెంబర్తి నరేష్ కుమార్, కార్యదర్శిగా అంగరి రమేష్, కార్యవర్గ సభ్యులుగా జిందం శ్రీనివాస్, నాగుల ప్రసాద్, దైవశెట్టిగా ద్యావరశెట్టి తిరుపతి లను చిట్టి పద్ధతిలో ఎన్నుకున్నారు.

### ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు
## తెలిపిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాద్ రూరల్: మార్చ్, 20 (ప్రజా జ్యోతి )** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సమస్త ముస్లిం ప్రజలకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ శాంతి, సహనం, దయ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ స్నేహపూర్వక వాతావరణంలో మెలిగి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కుటుంబం ఆనందంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు అందరూ తమవంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఆయుష్షు, ఐశ్వర్యం తీసుకురావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

### జిల్లా డీసీసీ కార్యవర్గంలో
## మండలంలోని ఇద్దరికీ చోటు





**నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు గురువారం డీసీసీ జిల్లా కార్యవర్గంలో కీలక పదవులు దక్కాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) ఉపాధ్యక్షుడిగా వదలలర్తి గ్రామానికి చెందిన గుడిపల్లి రామచంద్ర రెడ్డి,కార్యదర్శిగా గోపాల్ పెట్ కు చెందిన ఇమాం నియమితులయ్యారు. వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.

### కొత్త పంచాంగాలు
## చూస్తున్న గోపి పంతులు





**ఇందల్వాయి, మార్చి 20:( ప్రజా జ్యోతి న్యూస్)** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో ఆనందోత్సాహాల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా పంచాంగ శ్రవణం నిర్వహించి, కొత్త సంవత్సర ఫలితాలను ఆసక్తిగా విన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పంతులు గోపి పంచాంగం చదివి వినిపించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలో పాడి పంటలు బాగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలని భగవంతుని ప్రార్థించారు. ఉగాది సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, సంతోషంగా పండుగను జరుపుకున్నారు. సర్పంచ్ గంగామణి గంగారం ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాజీ చైర్మన్ గోపి మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు

- గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు




**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 20:** పరాభవ నూతన సంవత్సరం ఉగాది పర్వదినం పండగను పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉగాది పండుగ ను ప్రజలు రైతులు వైభవంగా జరుపుకున్నారు. కొల్చారం,అప్పాజీ పల్లి వరిగుంతం ,రాంపూర్, రంగంపేట తో పాటు ఆయా గ్రామాలలో గ్రామ దేవతలకు దుర్గమ్మ నల్ల పోచమ్మ తో పాటు దేవతలకు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగ అప్పాజీ పల్లి నాయిని వెంకట్ గౌడ్ గజినీ) రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు కోరం పల్లి రాణి గోపి,చలం నర్సిములు, వార్డు సభ్యులు నర్సిములు, సావిత్రి, రామాంజం, సుశీల, శేకులు,కార్య దర్శి పణిందర్, నాయకులు పహాడ్ పాషా, వీరేశం, సురేష్, యాదగిరి, పాండు రాంపూర్ లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మోహన్, నర్సింలు, సాయిరాం, నాగరాజు ,సంతోష్ , మధు, రవి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యువ నేతకు జిల్లా కార్యదర్శి పదవి

- పుల్లబోయిన దుర్గేష్ సేవను గుర్తించిన అధిష్టానం



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 20 :** యువజన కాంగ్రెస్ నేత పుల్లబోయిన దుర్గేష్ కు చక్కని అవకాశం దక్కింది. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కార్యకర్తలకు అధిష్టానం మంచి అవకాశం ఇచ్చింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో యువకులకు చోటునిచ్చింది. కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామానికి చెందిన యువజన నేత పుల్లబోయిన దుర్గేష్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. దుర్గేష్ ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**పార్టీ కోసం పని చేస్తా: దుర్గేష్**

రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని దుర్గేష్ తెలిపారు . నర్సాపూర్ నియోజకవ ర్గంలో కాంగ్రెస్ బలీయమైన శక్తిగా ఎదిగిందని, ఇందులో నియోజకవర్గానికి చెందిన అందరి పాత్ర ఉందన్నారు. తన వంతుగా తాను కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్ద కాలంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. తన ఏంపీకకు కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హనుమంతరావు, గాలి అనిల్ కుమార్, ఆవుల రాజిరెడ్డి, చిలుముల సుహాసిని రెడ్డి, చిలుముల శేషాసాయి రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు






**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 20 :** జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో ఉగాది పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా గురువారం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి సన్నిధిలో జరిగిన పంచాంగ పఠనం కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు మాయా గంగమణి మల్లేశం, తొడుపునూరి శివరామకృష్ణ, మామిళ్ల ఆంజనేయులు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వైద్య శ్రీనివాస్ పంచాంగ పఠనం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# బకాయి పారితోషికాలు విడుదల చేయాలి

- ఆశా వర్కర్ల డిమాండ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలు శుక్రవారం ఆర్డీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు తమ గోడును వెళ్లబోసుకుంటూ లేఖలో పేర్కొన్నారు. గత రెండు నెలలుగా పారితోషికాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి నెల 1వ తేదీనే అందే వేతనాలు, ఇప్పుడు సకాలంలో రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో ఆశా వర్కర్ల జీతం 18,000 చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు గుర్తు చేశారు. అనేక విధాలుగా సేవలు అందిస్తున్న తమకు ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం లేదని, అలాగే ఉద్యోగ భద్రత పర్మినెంట్ కల్పించాలనే డిమాండ్‌ను వారు ఈ సందర్భంగా లేవనెత్తారు. కనీస వేతనం అమలు చేస్తూ, తమను పర్మినెంట్ చేయాలని, తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలమ్మతో పాటు సంధ్య, అనిత, లత, మంజుల తదితర 25 మందికి పైగా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


P.H.C రెడ్డిపల్లి

# 27 ఏళ్లుగా నిరంతర సేవ

- చల్లని నీటితో డీసీఎం యూనియన్ సేవా కార్యక్రమం




**తూప్రాన్, ప్రజాజ్యోతి మార్చి 19:** తూప్రాన్ పట్టణంలో వేసవి వేడి దృష్ట్యా డీసీఎం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవీందర్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల ఎదుట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా బాటసారులకు చల్లని మినరల్ నీటిని అందించే సేవా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత 27 సంవత్సరాలుగా నిరంతరంగా చలివేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న యూనియన్ సభ్యులను అభినందించారు. ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉగాది రోజున పచ్చడి పంపిణీ చేయడం, ఉగాది నుండి మిర్గం వరకు నిరంతరంగా తాగునీరు అందించడం అభినందనీయమన్నారు. తూప్రాన్‌కు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు, ప్రయాణికులకు తాగునీరు అందిస్తూ యూనియన్ సభ్యులు సమాజ సేవలో ముందంజలో ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొక్కొండ సమత, కాశిరెడ్డి జైపాల్ నాయక్, యూనియన్ అధ్యక్షుడు రేపల్లె యాదగిరి, చెలిమెల జయరాములు, ఫక్రుద్దీన్, రేపల్లె రాజు, శ్రీనివాస్, కొత్తపల్లి నర్సింగ్ రావు, రాము, కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్

# చైర్మన్‌గా హనుమన్న గారి నరేందర్ రెడ్డి

- కాంగ్రెస్ బలోపేతమే నా ధ్యేయం




**వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చి 20** మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం నెలకొంది. హనుమన్న గారి నరేందర్ రెడ్డి తాజాగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. పార్టీపై నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహా తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ముందుకు సాగుతూ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కట్టుబడి ఉన్నానని మీడియాకు వెల్లడించారు.

### మహిళా డిగ్రీ కళాశాలలో

# అతిథి అధ్యాపక నియామకాలు




**సిద్దిపేట అర్బన్, మార్చి 20, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవన్ కుమార్ తెలిపారు. ఈ నియామకాలు కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ,అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మార్చి23 సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తుదారుల అర్హత పత్రాల పరిశీలన, డెమో , ఇంటర్వ్యూ ప్రక్రియలు 24 మార్చి 2026 ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించబడతాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీకి కనీసం 55% మార్కులు , ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50%,దీ.జు౹ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యంసంబంధిత సబ్జెక్టులో పి. హెచ్ డి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యం పి. హెచ్ డి అభ్యర్థులు అందుబాటులో లేకపోతే నెట్, స్లెట్ అర్హత గలవారు పరిగణనలోకి తీసుకోబడతారన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు గరిష్ఠంగా 72 గంటలు ,రోజుకు గరిష్ఠంగా 4 గంటలు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. నియామకం విద్యా సంవత్సరం ముగిసే వరకు రెగ్యులర్ లెక్చరర్ నియామకం జరిగే వరకు అమల్లో ఉంటుందన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి




**తొగుట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** భిన్నత్వంలో ఏకత్వంలా భారతీయ సాంస్కృతిలో మతసామరస్యంకు మహోన్నతమైన స్థానం ఉందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలంలోని వెంకట్రావుపేటలో రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం రాత్రి ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడంతో పాటు తోఫా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలు వేరైనా మనసులు ఒక్కటైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేవాలయ ఘంటారావం, మసీదు ప్రార్థనల ధ్వని, గిర్జా మ్రోగే గంటలు ఇవన్నీ మన దేశ ఆత్మను ప్రతిభింబించే స్వరాలని, ఐఖ్యతకు పిలుపునిస్తాయన్నారు. ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ కాదని, సహనానికి, క్షమకు, దానానికి, ప్రేమకు ప్రతీకని, ఒకే వేదికపై అన్ని మతాల వారు కూర్చోని విందులో పాల్గొనడం మనమందరం ఒకటేనన్న మహోత్తర భావనకు నిదర్శనమన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో మతసామరస్యం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, బతుకమ్మ పండుగతో పాటు రంజాన్, క్రిస్మస్ పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి సహకారం అందించడం జరిగిందన్నారు. మతంపై కాకుండా మానవత్వంపై మన విశ్వాసం ఉండాలని, విభేదాలపై కాకుండా ఐఖ్యతపై మన ప్రయాణం సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు స్వామిగౌడ్, పులిగారి శివయ్య, వార్డు సభ్యులు జహంగీర్, పిట్ల వెంకటేష్, మిద్దె శ్రీనివాస్, ఎంగలి నరేందర్, వడ్డె నర్సింహులు, పులిగారి నర్సింహులు, జీడిపల్లి గోవర్ధన్ రెడ్డి, , పిట్ల వెంకటయ్య, ఈదుగల్ల పర్శరాములు, సుతారి రాములు, కనకరాజు, పాత్కుల బాలేష్, నవీన్, లక్ష్మణ్, చంద్రం, షాదుల్, నజీమ్, ఆజాం, స్వామి, నాగయ్య, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

# మైనార్టీలకు పెద్దపీట

- రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా నేత కడపల నరసింహారెడ్డి



**ములుగు, మార్చి 20 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందించడంలో పెద్దపీట వేస్తుందని జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన నేత కడపల నరసింహారెడ్డి అన్నారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తుఫాను మండల కేంద్రమైన ములుగులో గురువారం ముస్లింలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు సంక్షేమ పథకాలతో పాటు న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్,వాజిద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,కుమార్,జాఫర్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### ములుగు మండలంలో

# ఘనంగా తెలుగు వత్సరాది ఉగాది పండగ

**ములుగు, మార్చి 20 (ప్రజా జ్యోతి)** తెలుగు వత్సరాది పరాభవ సంవత్సరం ఉగాది పండుగను ములుగు మండలంలోని హిందువులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఇండ్లను పచ్చటి మామిడి తోరణాలు,వేప కొమ్మలతో అలంకరించి తీపి వంటకాలు (భక్షాలు),పచ్చడి నీ కొత్త మట్టి కుండలో తయారుచేసి దేవుడికి నైవేద్యంగా సమర్పించి పండగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఆలయాలలో వేద పండితులు ఈ సంవత్సరంలో జరిగే పండుగల వివరాలు,పంటల అభివృద్ధి,వర్షాపాతం లాంటి వివరాలను ప్రజలకు వినిపిస్తూ పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని సర్పంచులు ప్రజలు హాజరై వేద పండితులు చెప్పే పంచాంగ శ్రవణాన్ని ఎంతో ఆసక్తిగా వింటూ ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులపై చర్చించుకున్నారు.

### ఉగాది వేడుకల్లో మల్లన్న ఆలయ

# అర్చకునికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



**కొమురవెల్లి, మార్చ్ 20 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకులు, నాదస్వర విద్వాంసులకు ప్రతి సంవత్సరం ప్రకటించే ఉత్తమ అవార్డులలో ఈ ఏడాది కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ అర్చకునికి గౌరవం దక్కింది. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ స్థానాచారి పడిగన్న గారి మల్లయ్య స్వామి ఉత్తమ అర్చకునిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న మల్లయ్య స్వామికి దేవాలయ అర్చకులు, సిబ్బంది అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

### తొగుటలో నేడు మక్కజొన్న,

# పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాలు

- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రంలో మక్కజొన్న, పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాలను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ శనివారం ప్రారంభించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) లు పాల్గొంటారని, మక్కజొన్న, పొద్దుతిరుగుడు పువ్వు గింజల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడానికి మండల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వార్డ్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కొండపాక: మార్చి 20 (ప్రజా జ్యోతి ):-** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కుకునూర్ పల్లి ఎస్‌హెచ్‌ఓ, ట్రైనీ ఐపీఎస్ ఆయేషా పాతిమా తెలిపిన వివరాల ప్రకారం, మద్దూర్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన నారదాస్ పవన్ (25) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన పవన్, తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా కుకునూర్ పల్లి గ్రామ శివారులో అతను ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పవన్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పరిగి పట్టణ ప్రజలకు ఈద్ ముబారక్..

### – మీర్ మహేమూద్ అలీ, మీర్ తాహేర్ అలీ

పరిగి, మార్చి 20 (ప్రజాజ్యోతి): ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ నెల కఠిన నియమాలు, ఉపవాస దీక్షలు భక్తి శ్రద్ధలతో పూర్తి చేసుకొని శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో నేడు ముస్లింలు రంజాన్ పండుగ ఈద్ ఉల్ ఫిత్ర్ జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి



కోఆప్షన్ సభ్యులు మీర్ మహేమూద్ అలీ, 13వ వార్డు కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ పరిగి ముస్లిం సోదరులతో పాటు పట్టణ ప్రజలందరికీ ఈద్ ఉల్ ఫిత్ర్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ కరుణ అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, భక్తి, దాతృత్వం, ధార్మిక చింతనల సమ్మిళితంగా ఉండే పవిత్ర కాలమని వారు తెలిపారు. ఈ మాసంలో ముస్లింలు ఉపవాసాలు పాటించడం ద్వారా ఆత్మశుద్ధి సాధించడంతో పాటు, సమాజంలోని పేదలకు దానధర్మాలు చేయడం ముఖ్య విధి అని చెప్పారు. ప్రత్యేకంగా జకాత్, ఫిత్రా వంటి దానాలు రంజాన్ మాసంలో అత్యంత ప్రాధాన్యం కలవని తెలిపారు. ఆర్థికంగా బలమైన వారు తమ సంపాదనలో భాగాన్ని పేదలకు ఇవ్వడం ద్వారా సమానత్వం, సహానుభూతి భావాలు పెంపొందుతాయని తెలిపారు. ఈద్ ముందు ఫిత్రా ఇవ్వడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆనందంగా పండుగ జరుపుకునేలా చేయడం ముస్లింల ధర్మం అని చెప్పారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్ ఉల్ ఫిత్ర్ పండుగ మానవాళికి సౌహార్దం, సామరస్యం, సర్వమానవ సమానత్వం, కరుణ, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పట్టణములో అందరు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని కోరుకున్నారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

### –సిసి రోడ్డు ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ చెన్నప్ప

తాండూరు మార్చ్ 20 ప్రజా జ్యోతి :– తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం జెసిబి సహాయంతో చదును చేయి స్తున్న



పనులను గ్రామ సర్పంచ్ చెన్నప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మజీద్ సమీపంలోని రహీం ఇంటి నుండి ప్రాజెక్టు కెనాల్ కాలువ వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమిని చదును చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మాణం చేయడంతో ఆ కాలనీ ప్రజల రాకపోకలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా వర్షాకాలంలో అల్లాపూర్ ప్రాజెక్టు కెనాల్ నుండి వచ్చే వరద నీటిని కూడా నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్డే రమేష్, వడ్డే శ్రీనివాస్, రహీం తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

### డ్వాక్రా భవనం, సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### సర్పంచ్ మూడవత్ జైవీర్ లాల్, ఉప సర్పంచ్ సతీష్ కుమార్

బషీరాబాద్ మార్చి ,20ప్రజా జ్యోతి: తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో జలాల్ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ జై వీర్ లాల్, ఉప సర్పంచ్ సతీష్





కుమార్ (మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్)అన్నారు. బషీరాబాద్ మండలం జాలాల్ పూర్ గ్రామంలో డ్వాక్రా భవనం సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామానికి పదిలక్షల ద్వాక భవనం, సుమారు 6 లక్షల సిసి రోడ్డు పనులు మొదలు చేయడం జరిగింది ఇట్టి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరి సహకారం ఉంటే ఎమ్మెల్యే ద్వారా ఇక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతామని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన సిసి రోడ్, సైడ్ డ్రైన్స్, మంచినీటి సమస్య, విద్యుత్తు ఎటువంటి సమస్య రాకుండా చూసుకుంటామని అన్నారు.

# ప్రేమ, త్యాగం, సహనానికి ప్రతీక రంజాన్

### పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి.. సిల్వర్ డేల్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు

చేవెళ్ల, మార్చి 20 (ప్రజా జ్యోతి): ప్రేమ, త్యాగం, సహనానికి




ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ విద్యార్థుల్లో మత సామరస్యాన్ని పెంపొందిస్తుందని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి పేర్కొన్నారు. చేవెళ్ల పట్టణంలోని సిల్వర్ డేల్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాస విశిష్టతలను విద్యార్థులు ఉపన్యాసాల రూపంలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ప్రాముఖ్యత, దానధర్మాల అవసరం, పరస్పర సహకారం వంటి అంశాలను చిన్నారులు స్పష్టంగా వివరించారు. కార్యక్రమం ఆద్యంతం కనుల విందుగా సాగగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు హాజరైన వారిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రీటింగ్ కార్డుల ద్వారా పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాఠశాల ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాల్గొని సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ ద్వారా ప్రేమ, త్యాగం, సహనం వంటి విలువలు పిల్లల్లో పెంపొందుతాయని, భిన్న మతాల మధ్య స్నేహభావం బలపడుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సునీత రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో ముస్తాబై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,



ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## రాళ్లవారి పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 20 (ప్రజాజ్యోతి) కుంట్లూరు డివిజన్ జయప్రకాష్ నగర్ కు చెందిన ప్రముఖ సిద్ధాంతి రాళ్ల శివరామచార్యులు చేత గుణింపబడిన రాళ్లవారి శ్రీ పరాభవ నామ సంవత్సర (2026–2027) పంచాంగాన్ని తాజా మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవాసమితి చైర్మన్ గారాల శ్రీనివాస్ గౌడ్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆయన చేతుల మీదుగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ తో కలసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రహాల సంచారాన్ని బట్టి మానవుల రాశి ఫలాల్లో పరిస్థితులు మారుతాయి అన్నారు. ఒక పంచాంగాన్ని వ్రాయడం వంటి చిన్న విషయం కాదని అందుకు నిరంతర శ్రమ కఠోర దీక్ష అవసరం అన్నారు.సిద్ధాంతి రాళ్ల శివరామ చారి రాళ్లవారి పంచాంగం పేరుతో చాలా సంవత్సరాల నుండి పంచాంగాన్ని గుణించడం అభినందనీయమన్నారు. పంచాంగంలో పొందుపరిచిన విషయాల ద్వారా భవిష్యత్తులో రాశి ఫలాలను బట్టి జరగబోయే విషయాలను ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కంప్యూటర్ యుగంలోనూ పంచాంగాలకు ఉన్న ప్రాముఖ్యత తగ్గలేదన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సిద్ధాంతి రాళ్ల శివరామచార్యులు పంచాంగం ఆవిష్కరణకు విచ్చేసిన పెద్దలకు శ్రీ పరాభవ నామ సంవత్సర క్యాలెండర్లను అందజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు వేడుక

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 20 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో జామియా మసీదులో అత్యంత పవిత్రమైన రంజాన్ మాస చివరి శుక్రవారం రోజు కావడంతో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ముస్లింలు ఎంతో



అట్టహాసంగా,వైభవంగా రంజాన్ ఇఫ్తార్ విందు వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ...రంజాన్ పండుగ (ఈద్ అల్–ఫితర్) ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం,ఇది ఆత్మ నియంత్రణ, దానగుణం మరియు ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక. నెల రోజుల పాటు తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసాలు పాటిస్తూ, పేదలకు 'జకాత్' (దానం) చెల్లిస్తూ, దివ్య ఖురాన్ ఆవిర్భావ వేడుకగా రంజాన్ వేడుకను జరుపుకుంటామని అన్నారు.

## ఎంపీ ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### ఈటెలను సత్కరించిన కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్

మేడ్చల్, మార్చి 20 (ప్రజాజ్యోతి):



మేడ్చల్ మల్కాజ్గిరి లోక్సభ సభ్యుడు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు మేడ్చల్ శివారు పూడూరులోని ఆయన నివాసంలో బిజెపి నేతల మధ్య ఘనంగా జరిగాయి. శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ వాట్చపల్లి అర్చన శ్రీనివాస్ ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు వెలువరిచారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకై అప్పటి రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా ఈతెల రాజేందర్ పనిచేశారని, ఆయన నేతృత్వంలోనే మల్కాజ్గిరి పార్లమెంటు పరిధి ఎల్లంపేట్ మున్సిపాలిటీలో, తాము కౌన్సిలర్ గా గెలిచి ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని చెప్పారు. ఎంపీ ఈటల రాజేందర్ మరిన్ని అత్యున్నత పదవులు సాధించాలని కోరుకుంటున్నట్లు కౌన్సిలర్ అర్చన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## హనుమాన్ దేవాలయానికి భూమి విరాళం

### దాతలకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులోని హనుమాన్ దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చారు. భక్తి భావంతో




తమ భూములను ఆలయానికి విరాళంగా అందజేశారు. బక్కారెడ్డి మాణిక్య రెడ్డి 100 గజాలు, శేరిపాల నర్సింహారెడ్డి 30 గజాలు, శేరి అడవి రెడ్డి నరసింహారెడ్డి 30 గజాలు, శేరి ఎడ్డి సత్తి రెడ్డి 30 గజాలు చొప్పున మొత్తం 190 గజాల స్థలాన్ని దేవాలయానికి సమర్పించారు. దాతల ఈ సహకారంతో దేవాలయ అభివృద్ధికి ఊతం లభించనుంది. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు. మల్కాపూర్ గ్రామ ప్రజల తరఫున హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# డయాలసిస్ కేంద్రం మూత..రోగుల ప్రాణాలతో నిర్లక్ష్య ఆట!

### సమాచారం లేక ఇబ్బందుల్లో 50 మంది రోగులు.. తక్షణం సేవలు పునరుద్ధరించాలని డిమాండ్

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి): స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న డయాలసిస్ కేంద్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మూసివేయడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. సుమారు 50 మంది



డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్న ఈ కేంద్రం అకస్మాత్తుగా నిలిచిపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డయాలసిస్ కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులకు 'కరెంట్ సరఫరా నిలిచిపోయింది' అనే కారణంతో సేవలు నిలిపివేశామని చెప్పడం పట్ల రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్, షాద్ నగర్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

**స్పందించిన ఎమ్మెల్యే యాదయ్య:** ఈ ఘటనపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే యాదయ్య జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడారు. డయాలసిస్ కేంద్రాన్ని పక్కనే ఉన్న



పాలియేటివ్ కేంద్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి డయాలసిస్ సేవలు పునరుద్ధరించాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

**రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**
**బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని భాజపా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకెళ్లిన అనంత్ రెడ్డి, ప్రస్తుతం ఉన్న కేంద్రాన్ని పక్కనే ఉన్న పాలియేటివ్ కేంద్రానికి తరలించాలని సూచించారు. సమస్యను కలెక్టర్తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వైద్యులు తెలిపారు.



అధికారుల అనుమతి లభించిన వెంటనే కేంద్రాన్ని పక్క భవనానికి మార్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతవరకు రోగులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అనంత్ రెడ్డి వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మధుకర్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ, అనిల్, బండారి చందు, పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో సామూహిక జన్మదిన వేడుకలు

జమ్మికుంట, మార్చి20 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లోని స్పందన అనాధ శరణాలయంలో ఉగాది పండుగ నేపథ్యంలో సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలు




నిర్వహించారు.. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం పిల్లలందరికీ సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ పిల్లలతో కలిసి ఉగాది పచ్చడి తాగి, బక్షాలు పంచి వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ... కొత్త తెలుగు సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, రైతులకు పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వోల్లాల శ్రీకాంత్, మేడగొని భరత్, మిడిదొడ్డి సాయిరాం, కళ్లపెల్లి రాకేష్, తాళ్లపెల్లి రాకేష్, అభి తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీ ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విలాసాగర్ సర్పంచ్

జమ్మికుంట, మార్చి20 (ప్రజాజ్యోతి ): మల్కాజ్గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు ఈటల నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్



భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరెల్లి భాస్కర్, వార్డు సభ్యుడు గరిగంటి లింగమూర్తి, నాయకులు వెంకటేష్, కుక్కల రమేష్, గరిగంటి అశోక్, కొలిపాక శ్రీనివాస్, చిలుక అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభం

కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి): మండలంలోని రాజారాం తండాలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించి గ్రామపంచా



యతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిధులు మంజూరు గ్రామాభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శమని, నూతన భవనం ద్వారా పరిపాలన సేవలు వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచులు ఆకుల సుజాత రాజేంధర్, తిరుపతినాయక్, ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు చెదలు సత్యనారా యణ, మాజీ సర్పంచ్ బైర హేమలతమల్లేశ్, పులి హరిప్రసాద్, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తొఫా లు పంపిణీ

గొల్లపెల్లి మర్చి 20 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తొఫా పంపిణీ చేయడం జరిగింది.నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముస్లీం సోదరుల అభివృద్ధి కొరకు ఎల్లవేళల తప్పకుండా పనిచే స్తుందన్నారు ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రాష్ట్ర ముఖ్యమంత్రి



వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్ చెవులమద్ది రమేష్ సిరికొండ తిరుపతి చెవులమద్ది విక్రమ్ గంగాధర నరేష్ చెవులమద్ది మల్లేష్ చెవులమద్ది గంగమల్లు ఆవుల ప్రవీణ్ జేరిపోతుల రాజేష్ తుడం నవీన్ కాలువ మధు తూర్పతి అంజన్న కట్కూరి రామయ్యా రామడుగు తిరుపతి నేరెళ్ళ మహేష్ ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘూలేలాల్ జీ స్ఫూర్తితో "సింధీ"లకు ప్రత్యేక గుర్తింపు

- వ్యాపార, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందున్న సింధీ సమాజం*
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (ప్రజాజ్యోతి ) భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ఒక ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజం సింధీలదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీతమైన నష్టం జరిగినా, ఝూలేలాల్ జీ స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రత్యేక గుర్తింపును తిరిగి తెచ్చుకుంటూ తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్న ఘనత సింధీ సమాజానిదేనని పేర్కొన్నారు. శుక్రవారం సింధీల ఆర్యాధ్య దైవం ఝూలేలాల్ జయంతి. తెలుగు వారికి ఉగాది పర్వదినం మాదిరిగానే ఝూలేలాల్ జయంతి రోజే సింధీలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా సింధీ సామాజిక వర్గం వారంతా కరీంనగర్ లోని గాంధీ రోడ్ వైశ్యా భవన్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సింధీ యువకులు, మహిళలు ఉల్లాసంగా, ఉత్సాహంగా న్రుత్యం చేయగా, వారితో కలసి బండి సంజయ్ సైతం డ్యాన్సు చేశారు. అనంతరం సింధీలు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సింధీ సామాజికవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు.తెలుగు వారికి ఉగాది పర్వదినం ఎంతటి ప్రాధాన్యత ఉందో, సింధీ సమాజానికి ఈరోజు అంతటి ప్రాధాన్యత ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు సింధీ ప్రజల ఆరాధ్య దైవం, మార్గదర్శకుడైన భగవాన్ ఝూలేలాల్ జీ జయంతి. ఆ మహానుభావుడు పుట్టిన రోజునే సింధీ సమాజమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటోందని తెలిపారు . ఈ వేడుకలనే "చేటీ చంద్" పర్వదినంగా భావిస్తూ సింధ్ సమాజం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అన్ని మతాలను గౌరవించాలని, న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలనే ఝూలేలాల్ జీ సందేశం చిరస్మరణీయమన్నారు.వ్యాపారం చేయడంలో సింధీలు దిట్ట. అందుకే ప్రపంచంలోనే అపర కుబేరుల స్థానంలో చోటు సంపాదించుకున్న అదానీ కుటుంబానివి సింధీ మూలాలేనని తెలిపారు.. ఇంత గొప్ప చరిత్ర ఉన్న సింధీ ప్రజలు "ఝూలేలాల్ జీ" బాటలో నడుస్తూ మరింతగా రాణిస్తూ సమాజానికి సేవ చేయాలని, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.





# నార్మెట్లలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కి రైతులు తరలిరండి

రైతుల కోసం ప్రతి మండలంలో బస్సుల ఏర్పాట్లు

సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత

జమ్మికుంట, మార్చి20 ( ప్రజాజ్యోతి ): సిద్దిపేట జిల్లా నార్మెట్లలో ఆయిల్పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంతో పాటు సుమారు 150 స్టాళ్లను వీక్షించేందుకు హుజురాబాద్ నియోజక వర్గంలోని ప్రతి మండలం నుంచి బస్సులు ఏర్పాటు చేసినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా మార్చి 21, 22 తేదీలలో నార్మెట్ల గ్రామంలో సుమారు 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, సాగు విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు పరిచయం చేయబడనున్నాయి. రైతుల సౌకర్యార్థం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, సైదాపూర్ మండలాల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. మార్చి 21న ప్రతి మండలం నుంచి ఒక బస్సు ఉదయం 7 గంటలకు నిర్దేశిత ప్రదేశాల నుంచి బయలుదేరనుంది. మార్చి 22న ప్రతి మండలం నుంచి నాలుగు బస్సులు కార్యక్రమ స్థలానికి చేరేలా చర్యలు తీసుకున్నారు. బస్సుల ప్రయాణ మార్గాల వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను



సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని అధికారులు కోరుతున్నారు..

# మొట్లపల్లిలో .అంగన్వాడి పాలు. నీటి పాలు. పర్యవేక్షణ లోపం. అంటున్న గ్రామస్తులు.

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మోట్లపల్లి గ్రామ శివారులో .గల కొత్త కుంట. గొర్రె లో. అంగన్వాడిలో. గర్భిణీ స్త్రీలు బాలింతలు .పిల్లలకు అందించే .పౌష్టికాహార పాల ప్యాకెట్లు .శుక్రవారం ఉదయం వెలుగు చూశాయి.దీంతో గ్రామంలో తీవ్ర చర్చ నెలకొంది. ఈ విషయమై పలువురు గ్రామస్తులు.ఐసిడిఎస్ సూపర్వైజర్లకు .సమాచారం అందించగా .సూపర్వైజర్లు సావిత్రి .పద్మలు .గ్రామంలో గల రెండు అంగన్వాడి సెంటర్లను తనిఖీ



చేసి. విచారణ చేపట్టారు. విచారణలో పాల ప్యాకెట్లు అందరికీ పంచినట్లు తేలిందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు తెలిపారు .మరి ఈ ప్యాకెట్లు ఎక్కడి .అనే చర్చ గ్రామంలో నెలకొంది. పర్యేక్షించవలసిన అధికారులు వారి నిర్లక్ష్యం వల్లనే పౌష్టికషక ఆహారమైన ఈ పాల ప్యాకెట్లు నీటి పాలు అవుతున్నాయని. గ్రామస్తుల ఆరోపిస్తున్నారు .ఈ ప్యాకెట్లు ఎక్కడి అని తేల్చాల్సిన అవసరం ఐసీడీఎస్ అధికారులపై ఉంది.

# చెట్లు నరకడం హత్యకన్నా ఘోరం

- ఈత చెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్

కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి): ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని తెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. గీత కార్మికులతో కలిసి ధ్వంసమైన చెట్లను



పరిశీలించారు. రెక్కాడితే డొక్కాడని గౌడ కులస్థుల జీవనాధారాన్ని బొమ్మెన గ్రామానికి చెందిన పట్టా భూమి సర్వే నెం.59/1 లో కొంతమంది వ్యక్తులు శుక్రవారం ఉదయం వేళల్లో సుమారు 300 ఈత



చెట్లను అకారణంగా తొలగించారని, చెట్లు నరకడం హత్యకన్నా ఘోరమని వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో, ఎస్ఐలకు గౌడ సంఘం సభ్యులతో కలిసి వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. గౌడ సంఘం సభ్యులు లస్మయ్య, లింగన్న, గంగాధర్, నడ్పి అంజయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎక్సైజ్ సిఐ బొమ్మెనలో ఈత చెట్లను ధ్వంసం చేశారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సిఐ సందీప్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు.సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, ఈత చెట్లను నరికివేయడం వెనుక ఉన్న కారణాలపై ఆరా తీశారు. స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించి వివరాలు పంచనామా నిర్వహించారు. బాధ్యులపై ఫిర్యాదు బాధ్యులపై మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాఠశాల సౌకర్యాలు కల్పనకు సీడ్ గ్రోస్ సంస్థ 1,61,152 రూపాయల విరాళం,

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, గ్రామస్తులు,

ఎండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి మండలంలోని, గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి కృషితో, సీడ్ గ్రోస్ విత్తన ఉత్పత్తి సంస్థ ఒక లక్ష అరవై ఒక్క వేయి,నూట యాభై రెండు రూపాయల భారీ విరాళం అందించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ, సీడ్ గ్రోస్ విత్తన సంస్థ సామాజిక బాధ్యతతో సిఎస్ఆర్ కింద పాఠశాల భవనం తరగతి గదులకు అలాగే గొట్టపు భావికి టెక్స్మో పంప్ సెట్ అమర్చే నిమిత్తం ఒక లక్ష అరవై ఒక్క వేయి నూట యాభై రెండు రూపాయలు వెచ్చించడం జరిగిందని, సదర్ నిధులను ఆన్లైన్ బదిలీ చేయడం ద్వారా ఏసియన్ పెయింట్ సంస్థకు బదిలీ చేసి రంగులు వేయించడం జరిగిందని ఆకర్షణీయమైన తరగదు గదుల ద్వారా విద్యార్థులు పాఠశాల వైపు ఆకర్షితులు అవుతారని నమోదు తో పాటు హాజరు శాతం పెరుగుతుందని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని మరింత సౌకర్యవంతంగా నిర్వహించడానికి విద్యార్థుల భౌతిక అవసరాల నిమిత్తం మీరు అందుబాటు కొరకు విద్యుత్ మోటార్ బిగించడం వలన పాఠశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రధానోపాధ్యాయులు తెలిపారు, అలాగే పాఠశాలలో అందమైన రంగురంగుల తరగతి గదులు, ఆహ్లాదకరమైన




వాతావరణం పచ్చని చెట్లు ఆకర్షణీయమైన ప్రత్యేకమైన ఏకరూప దుస్తులు చక్కటి క్రమశిక్షణ నాణ్యమైన విద్యా బోధన తో పాటు విజ్ఞాన విహారయాత్రలు నిర్వహిస్తూ ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలకు దీటుగా గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని తెలిపారు, మా పాఠశాలకు సౌకర్యాల కల్పనకు సహకారం అందించిన సీడ్ గ్రోస్ విత్తన సంస్థ యాజమాన్యానికి, మా పాఠశాల తరఫున విద్యార్థులు తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఉపాధ్యాయ బృందం తరపున గ్రామస్తులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సౌకర్యాల కల్పనకు పాఠశాలకు సహకారం అందించిన సదరు సంస్థ బాధ్యులను,



త్వరలోనే గ్రామ సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం ప్రజల సమక్షంలో అభినందన కార్యక్రమం నిర్వహించడంతో పాటు,జిల్లా మండల విద్యాశాఖ తరఫున సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు,

# చందయ్యాపల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఘనంగా

## జాతరలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం, మార్చి 19 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లె గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. జాతర సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఉదయం స్వామివారి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం ఆలయ పూజారి శ్రీపేరుంబుధురి ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం బుగ్గారం, చిన్నాపూర్, వెల్గొండ, నేరెళ్ల, గోపులాపూర్, కల్లెడ, జగిత్యాల, ధర్మపురి, తక్కళ్లపెల్లి, సోమనపెల్లి తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొండపై ఉన్న ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.



రాత్రి స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణల మధ్య శోభాయమానంగా అలంకరించిన రథాన్ని భక్తులు లాగుతూ భక్తి భావాన్ని వ్యక్తపరిచారు. రథోత్సవం గ్రామమంతా ప్రదక్షిణగా సాగింది. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. శాంతిభద్రతల నిమిత్తం పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదె మహేష్, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ మ్యాకల వెంకటేశ్, వేముల సుభాష్, భాదినేని రాజేందేర్, నాగునూరి నర్సాగౌడ్ జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బోయినిపెల్లి ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన సర్పంచ్ మకిలి దాసు

మేడిపల్లి,మార్చి 20 ప్రజా జ్యోతి పవిత్ర రంజాన్ మాసం చివరి రోజా సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ మకిలి దాసు ఆధ్వర్యంలో గ్రామ ముస్లిం సోదరులకు



ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మిత్రులతో కలిసి సర్పంచ్ ఇఫ్తార్‌లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, బీఆర్ఎస్ పార్టీ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ,ఆర్మూర్ హరీష్, మోతె చారి,డబ్బా బాబు గౌడ్, ఎండీ ఆన్సర్,తోపారపు నవీన్, బంద్ర అనిల్,ఆర్మూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్య,ఆరోగ్య రంగాలకు అన్యాయం..

కరీంనగర్ టౌన్, మార్చి 20 (ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు కేటాయించిన నిధులు ప్రజల ఆశలకు, రాష్ట్ర అవసరాలకు సరిపోకుండా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని, ఈ రంగాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని




చెప్పారు.అయితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ప్రస్తుత బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన నిధులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల కొరత నివారణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే కార్యక్రమాలకు సరిపోవని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యారంగానికి 26,674 కోట్లు అనగా మొత్తం బడ్జెట్లో విద్యకు 8.22 శాతం మాత్రమే కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్ లో గత సంవత్సర కేటాయింపుల కంటే ఇది కేవలం 0.63 శాతం మాత్రమే పెంచి కేటాయింపులను 8.22 శాతంకు కుదించారనీ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2024-25 లో 7.3 శాతం, రెండవ సంవత్సరం 2025-26 లో 7.57 శాతం, ప్రస్తుత బడ్జెట్లో 8.22 శాతం మాత్రమే కేటాయించింది.కానీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తానిచ్చిన హామీనీ సైతం నిలబెట్టుకోక పోవడం శోచనీయం అనీ అన్నారు..అలాగే వైద్య రంగంలో కూడా ఆసుపత్రుల మౌలిక సదుపాయాల అభివృద్ధి, వైద్య సిబ్బంది నియామకాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల బలోపేతానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో సామాన్య ప్రజల అవసరాలు పక్కనపెట్టబడినట్టు కనిపిస్తోందని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు తగిన నిధులు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.అంబటి జోజి రెడ్డి ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకుని విద్యా మరియు వైద్య రంగాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని గుర్తుచేస్తూ, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను పునఃసమీక్షించాలని ఆయన కోరారు.

## శ్రేయాస్ పురస్కారం
# పొందిన సత్తుపల్లి ప్రముఖులు





**సత్తుపల్లి మార్చి20(ప్రజాజ్యోతి)** పరాభవ ఉగాది పర్వదిన సందర్భంగా శ్రేయాస్ మీడియా సంస్థ నుండి సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు ప్రముఖులు మూడు రంగాలలో ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు. గురువారం ఖమ్మం పట్టణ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో శ్రేయాస్ సంస్థ అధినేత గండ్ర శ్రీనివాస్ తోపాటు సినీరంగ ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి, గాయనీ గాయకులు సునీత, ధనుంజయ్, బుల్లితెర నటీనటులు నిరుపమ్, మంజుల తదితరులు పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణ ప్రముఖులు జి.వి.లింగారెడ్డి పేద విద్యార్థుల విద్యాదాతగా, ఉత్తమ కళాశాల అధినేతగా జి.వి.లింగారెడ్డి, ఎన్.రాజేశ్వరరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యాధికారిగా, సాహిత్య విభాగం నుండి జాతీయ అవార్డు గ్రహీత బి.మధుసూదన రాజు ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లి ఏరియా
# డీఎల్ఆర్ కార్యదర్శికి సన్మానం






**సత్తుపల్లి మార్చి20(ప్రజా జ్యోతి)** స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల కనీస వేతన మండలి చైర్మన్, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో జలగం వెంగళరావు ఉపరితల గనికి డి.ఎల్.ఆర్ కార్యదర్శిగా ఎన్నిక కాబడిన సుభాని ని సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దోమ ఆనంద్ మాట్లాడుతూ సత్తుపల్లి పరిసర ప్రాంతంలోని రైతులు సింగరేణి అభివృద్ధికి తమ పంట పొలాలను సైతం త్యాగం చేశారని, త్యాగానికి ప్రతిఫలంగా సింగరేణి సంస్థ కల్పించిన ప్రైవేట్ ఉద్యోగాల పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించి, డిఎల్ఆర్ కార్మికుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు, బెల్లం చిరంజీవి, శ్రీపాటి శ్రీనివాసరావు, తన్నీరు శ్రీనివాస్, గుంజ వెంకటేశ్వరరావు, గుంజ లక్ష్మణరావు, బీరపల్లి సాయిబాబు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యతగా ముందుకు సాగాలి









**ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి:** మున్నూరు కాపు కులస్తులందరూ ఐక్యతగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక కరెంట్ ఆఫీస్ వద్దగల పింగళి హోండా షోరూంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో 5,19 వార్డులలో చిల్లా విజయభారతి శ్రీనివాస్, పింగళి అనూహ్య నరేష్ ఇద్దరు మహిళలు మున్నూరు కాపు సంఘం నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీలు మున్నూరు కాపులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని, పదవులకు విషయంలో ప్రక్కకు పెట్టడం బాధకరమని పేర్కొన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని ఆకాంక్షించారు. ఇల్లందులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం పలువురు మున్నూరు కాపు కులస్తులు ప్రస్తుత కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర రావు, కటకం పద్మావతి, తోట మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర్ రావు, కటకం పద్మావతి, తోట లలిత శారద, లాయర్ దంతాల ఆనంద్, ఉపాధ్యక్షులు పగడాల చందు, పాలెపు ఆనంద్, మున్నూరు కాపు కులస్తులు రాజూరి మంజుల, నల్ల శ్రీను, దుర్గారావు, పెద్దినేని హరినాథ్ బాబు, కలవల సుధాకర్, చెట్టి సునీత, రాఘవరపు రాకేష్, ప్రేమ్, గౌతమ్, మాధవ్, నితీష్, బత్తిని సాంబ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి:** ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్ ) పర్వదినాన్ని ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలన్నారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తు చేశారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు.

## అమెరికా ప్రపంచ
# శాంతికి విఘాతం కలిగిస్తున్న యుద్ధ పిపాసీ




**ఖమ్మం: మార్చి 12 ప్రజా జ్యోతి** అమెరికా దేశం ఒక యుద్ధ సిపాసి ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుంది. మిడిల్ ఆసియా దేశాలపై పెత్తనం చేస్తూ మధ్య ఆసియా దేశాలను నిత్యం యుద్ధ కూపంలో ఉంచుతుంది. ఆయుధాలు అమ్ముకోవడం కోసం ప్రపంచ దేశాల మధ్య చిచ్చు పెడుతుంది. కూడఆయిల్ కారాగారాలను కొల్లగొట్టే పనిలో ఉంది. అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కి సూపర్ పోలీస్ గా వ్యవహరిస్తున్న అమెరికా, ఈ మధ్యకాలంలో దాని దాష్టికాన్ని డబల్ చేసింది. వెనిజులా దేశం పైన ఈ మధ్యనే అక్రమ దాడి చేసి ఆ దేశ అధ్యక్ష దంపతులను కిడ్నాప్ చేసి అమెరికాలో బంధించింది. ఐక్యరాజ్యసమితి మౌనంగా ఉండటంతో అమెరికా ఆగడాలు అంతులేకుండా పోయాయి. ఇజ్రాయిల్ దేశాన్ని అడ్డం పెట్టుకొని 3 వారాలుగా ఇరాన్ దేశంపైన యుద్ధం కొనసాగిస్తుంది. తొలి రోజే ఇరాన్ అధ్యక్షుడు ఖమేలిని హత్య చేసిన తర్వాత మానవ నివాసాల మీద ఆసుపత్రుల పైన చివరికి పాఠశాలల పైన కూడా కర్కసంగా దాడి చేస్తుంది. ఇరాన్ కూడా రగిలిపోతూ యుద్ధాన్ని తీవ్రతరం చేసింది. దీటుగా అమెరికాకు సహకరిస్తున్న అరబ్, దుబాయ్ ఖతార్, కువైట్ దేశాల పైన మిస్సైల్ దాడులతో పొరుగు దేశాలను గడగడలాడిస్తుంది. సరిహద్దు దేశాలు. అమెరికాకు భూభాగాలను మూల్యం చెల్లిస్తారని హెచ్చరించింది. ఇరాన్ ని 2, 3 రోజుల్లో ఓడిస్తామని ట్రంప్ మొదట్లో ప్రగల్బాలు పలికారు. యుద్ధం వారాల తరబడి కొనసాగుతోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ ధరలు పెరిగాయి. గ్యాస్ కొరత ఏర్పడింది. యుద్ధసెక ఇండియాకి కూడా తాకింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా యుద్ధాన్ని ఖండించాయి. తక్షణమే ఆపాలని సూచించాయి. అమెరికా దేశ ప్రజలు కూడా యుద్ధాన్ని ఆపాలని రోడ్లు ఎక్కుతున్న పరిస్థితి ఉంది. అమెరికాకు ఆశ్రయమిస్తున్న ఘలుఫ్ దేశాలు కూడ యుద్ధాన్ని ఆపాలని పిలుపునిచ్చాయి. ట్రంపు మొండి పట్టుదలకు పోయి నియంతృత్వంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో డాలర్ విలువ పడిపోయే ప్రమాదం ఉంది. రెండో ప్రపంచ యుద్ధంలో 1945 లో జపాన్ లో హీరోషిమా, నాగసాకిల నగరాల పైన పాచవికంగా అమెరికా అణుబాంబులు వేసి 2 లక్షల మంది ప్రజలను పొట్టన పెట్టుకుంది. ఆ నగరాలను స్మశానంగా మార్చింది. అణు విస్ఫోటనానికి క్షతగాత్రులైన లక్షల మంది ప్రజలు వారి సంతతి దశాబ్దాల పాటు అంగవైకులుగా పుట్టారు. 50 ఏళ్ల తర్వాత అక్కడ ప్రకృతి పున ప్రారంభమైంది. అమెరికా అణుభయాన్ని ప్రపంచానికి చూపించి అప్పటినుండి ప్రపంచంపై ఆధిపత్యం కొనసాగిస్తూ ఉంది. అయితే లెనిన్, స్టాలిన్ నాయకత్వంలో రెండో ప్రపంచ యుద్ధంలో నియంత హిట్లర్ ని ఓడించి బలమైన కమ్యూనిస్టు దేశంగా సోవేట్ రష్యా అవతరించింది. అప్పుడు అమెరికా అదుపులో ఉంది. కాలక్రమేణ సోవియట్ కుప్పకూలడంతో అమెరికా ప్రపంచం మీద ఆధిపత్యం చలాయించటం మొదలుపెట్టింది. జార్జ్ బుష్ కాలం నుండి ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్, నుండి ఇరాన్ వరకు సుమారు పది దేశాల మీద యుద్ధం చేసి అక్రమ ఆక్రమణలకు దిగింది. రసాయనక ఆయుధాలు ఉన్నాయనే నెపంతో 2003 జార్జ్ బుష్ కాలంలో ఇరాక్ పై దండెత్తి, అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ని ఉరితీసింది. తర్వాత ఆ దేశంలో అలాంటి ఆయుధాలు లేవని తేలింది. అనంతరం నియంత అనే నెపంతో గడాఫీని హత్య చేసింది. ఇప్పుడు ఇరాన్ పైన కూడ అదే నెపంతో యుద్ధాన్ని ప్రకటించి ఆదేశ అధ్యక్షుడిని ఖమేలిని హత్య చేసింది. అమెరికా మాత్రం అణు ఆయుధాలు, రసాయనిక ఆయుధాలు, యురేనియా ఆయుధాలు అత్యంత ప్రపంచానికి ప్రమాద కరమైనటువంటి మారణాయుధాలతో కలిగి ఉంటుంది. ఇతర దేశాలలో మాత్రం ఉండకూడదని ఆంక్షలు పెడుతుంది. ఒక దేశ సార్వభౌమధికారాన్ని ప్రశ్నించడానికి అమెరికాకి ఏం సంబంధం, కేవలం ఆయుధ బలంతో లొంగ తీసుకోవాలని చూస్తుంది. మధ్య ఆసియా దేశాలు ఎప్పుడూ బలహీనంగా ఉండాలని అమెరికా కుట్టిలబుద్ధిని చూపిస్తుంది. చిన్న దేశాల పైన ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ సంపద పుష్కలంగా ఉన్న మిడిల్ దేశాల పైన తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, నిత్యం బెదిరింపు దాడులకు దిగుతుంది. ఇరాన్ పై యుద్ధం ప్రపంచం ముందు దాని బలాన్ని చూపించుకోటానికి తప్ప పనికిరానియుద్ధంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఇరాన్ పై అక్రమ యుద్ధాన్ని అమెరికా, ఇజ్రాయిల్ తక్షణమే ఉపసంహరించుకోవాలని రష్యా, చైనా తోపాటు ఇండియా కూడా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాలలో ప్రాచీనమైన దేశాలు ఎనిమిది ఉంటే అందులో ఇరాన్ మొదటి స్థానంలో ఉంది క్రీస్తుపూర్వం ముందు ఈ దేశం ఉద్భవించింది. తర్వాత ఈజిప్ట్, సిరియా, వియత్నాం, ఆర్మీనియా, కొరియా, చైనా, భారత్ దేశాలు పురాతన దేశాలుగా ఉన్నాయని ప్రపంచ చరిత్ర చెబుతుంది. ఇరాన్ భూభాగమంతా చమురు నిలవలతో నిండి ఉంది వృద్ధిలో సంపన్నమైన దేశం కావడంతో, అపార సమురు నిలవలపై అమెరికా కన్నుబడింది. యుద్ధం వినాశకరం, ప్రపంచ శాంతిని దృష్టిలో పెట్టుకొని భారత్ బాధ్యతగా వ్యవహరించాలి. ఇంతటితో ఆపకపోతే చైనా, రష్యాలు జోక్యం చేసుకుంటే, మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే అవకాశం ఉంది. అదే జరిగితే ప్రపంచ మానవాళికి పెను ప్రమాదం జరుగుతుంది.

# రియల్టర్ల అహంకారానికి హద్దులే లేవా...?




- అక్రమ వెంచర్ పై వార్తలు రాస్తేవి లేఖర్లను అడ్రస్ లేకుండా చేస్తామని బెదిరింపులు
- చిట్టిరామవరం సర్వే నెంబర్ 20లో ఉద్రిక్త పరిస్థితి
- 19వ డివిజన్‌లో 9 ఎకరాల వ్యవసాయ భూమిలో వెంచర్ ఏర్పాటుకు రంగం సిద్ధం
- కార్పొరేటర్ భర్త అండతో రియల్టర్ ఆర్.కె దూకుడు ప్రవర్తన
- ప్రజాస్వామ్యాన్ని సవాల్ చేస్తున్న రియల్ మాఫియా
- అధికారుల మౌనంతో కార్పొరేషన్‌లో చర్చనీయాంశమైన ఘటన
- అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి ఘటనలు పెరిగే అవకాశాలు ఉన్నాయా ...?




**కొత్తగూడెం, మార్చి 20 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో వెలుగులోకి వచ్చిన రియల్ ఎస్టేట్ వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా చిట్టిరామవరం పరిధిలోని సర్వే నెంబర్ 20లో జరుగుతున్న వెంచర్‌పై సందేహాలు వ్యక్తమవుతుండగా ఈ వ్యవహారంపై సమాచారం సేకరించేందుకు వెళ్లిన విలేకర్లను రియల్టర్లు బెదిరించడం వివాదాస్పదంగా మారింది. స్థానిక వర్గాల సమాచారం మేరకు వ్యవసాయ భూమిగా నమోదైన ఈ భూభాగంలో కొందరు రాజకీయ అనుబంధాలు ఉన్న వ్యక్తులు కలిసి ప్లాట్లుగా విభజించి వెంచర్ చేపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ వెంచర్‌కు సంబంధించి అవసరమైన అనుమతులు తీసుకున్నారా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడంతో కొన్ని పత్రికల్లో కథనాలు వెలువడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వార్తలు రాసిన విలేకరిపై ఆర్.కె అనే రియల్టర్ మరియు అతని అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. మా వెంచర్ జోలికి వస్తే మంచిది కాదని, వార్తలు రాసేముందు ఆలోచించాలంటూ హెచ్చరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా తమకు ఉన్న నెట్‌వర్క్‌ను ప్రస్తావిస్తూ విలేకర్లపై ఒత్తిడి తీసుకురావాలనే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఈ వ్యవహారంలో స్థానిక కార్పొరేటర్ కుటుంబ సభ్యుల అండతో పాటు కొంతమంది అధికారుల మద్దతు కూడా ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కారణంగానే రియల్టర్లు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అగ్రికల్చర్ భూమి ప్లాట్లుగా విభజించడానికి అనుమతులపై అనుమానాలు**

19వ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 20లో ఉన్న 9 ఎకరాల వ్యవసాయ భూమిని వెంచర్‌గా మార్చేందుకు అవసరమైన అనుమతులు తీసుకున్నారా? ల్యాండ్ యూజ్ మార్పు జరిగిందా? స్థానిక సంస్థల అనుమతులు ఉన్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు అమాయక ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత నిర్మాణానికి అనుమతులు రాకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ వెంచర్లపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరుతున్నారు.

**ప్రజాస్వామ్యాన్ని సవాల్ చేస్తూ మీడియాను టార్గెట్ చేస్తున్నారా?**

వాస్తవాలు బయటపడుతాయన్న భయంతోనే విలేకర్లపై ఒత్తిడి, బెదిరింపులకు దిగుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మీడియా స్వేచ్ఛపై నేరుగా దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టు వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బెదిరింపుల ద్వారా వార్తలను అడ్డుకునే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని వారు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు?**

ఈ ఘటనపై ఇప్పటివరకు అధికార యంత్రాంగం నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విలేకర్లకు బహిరంగంగా హెచ్చరికలు జారీ అవుతున్నా చర్యలు లేకపోవడం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్థానికులు మాత్రం పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు. బెదిరింపులతో నిజాలను అడ్డుకోవడం సాధ్యం కాదని వాస్తవాలు వెలుగులోకి రావాల్సిందేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు నిజాలు తెలియాల్సిందేనని అంటున్నారు.

## ముస్లీం సోదర సోదరీమణులకు
# రంజాన్ శుభాకాంక్షలు: ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రజా జ్యోతి:** ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలకు ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఎంతో గొప్పవని తెలిపారు. ఈ ఉపవాసాలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగించుకుంటారని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో సోదరభావం పెంపొందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ కోరుకున్నారు.

# కుల మతాలకు ప్రతీక రంజాన్



**ఇల్లందు టౌన్, మార్చి 20, ప్రజాజ్యోతి:** కులమతాలకు ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ ఖాజీ ఆఫీస్ మొహమ్మద్ ఇబ్రహీం అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, సంపాదించిన సంపాదనలో కొంత పేదలకు దానం చేయడమే అని వివరించారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు క్రమశిక్షణను పెంచుతాయని, చరిత్రను స్మరించుకుంటూ సేవలో తరించాలన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వు నింపడమే రంజాన్ పండుగకు నిజమైన సందేశమని పేర్కొన్నారు. ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

శనివారం 21 మార్చి 2026

ప్రజాజ్యోతి



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి: ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్ ) పర్వదినాన్ని ముస్లింలు సంతోషంగా





జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలన్నారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తు చేశారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు.

## నవోదయలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థి

### –పాఠశాల యాజమాన్యం నుంచి ఘన సత్కారం

పినపాక,మార్చి 20(ప్రజాజ్యోతి) 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన గనగాని జస్వంత్ గౌడ్





90 మార్కులు సాధించి నవోదయ పాఠశాలలో సీటును సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలలో సిబిఎస్ఈ తరహాలో బోధన అందించడం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పోటీ తత్వం పొందించుకోవడం ద్వారా కాంపిటీటివ్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ విజయం సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ అండ్ డైరెక్టర్ సిహెచ్ జయసింహారెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ టీచర్ హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఘనంగా జాటోత్ ఠాణు నాయక్ 76వ వర్ధంతి

### జాటోత్ ఠాణు నాయక్ పోరాటం ఆదర్శనీయం

టేకులపల్లి,మార్చి20,ప్రజాజ్యోతి : గడిల పాలనకు వ్యతిరేకంగా విసునూర్ దేశముఖ్ దొరల పాలనకు,నిజాం నవాబు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాణు నాయక్ చేసిన పోరాటం ఆదర్శనీయమని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య లాలు నాయక్ అన్నారు.శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో జాటోత్ ఠాణునాయక్ 76వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతు భూమి కోసం, భుక్తి కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించింది. దొరల గడీలకు ఎదురు నిలబడి, వారి దౌర్జన్యాలను ప్రశ్నించిన ధైర్యవంతుడు ఆయన. ప్రజలలో స్వాభిమానం, పోరాట స్ఫూర్తిని పెంచిన నాయకుడు. 1950 మార్చి 19న మొండ్రాయి గడిలో దొరలు ఆయనను క్రూరంగా హత్య చేశారు. కానీ ఆయన త్యాగం తెలంగాణ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండలం అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్, అజ్మీరా రమేష్, బానోత్ బద్రు నాయక్, దేవా, రాజు, అజ్మీరా గణేష్, ఇస్లావత్ చందా, భూక్యా దళ్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులను పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి స్కాంలు చేస్తున్నాడని అన్నారు. అందులో సీఈ, ఈఎన్‌సీ అందరూ రిటైర్డ్ వాళ్లే ఉన్నారని తెలిపారు. నాలుగైదు స్కూళ్లను ప్యాకేజీ చేసి అన్యాయాలకు తెర తీశారని హరీశ్‌రావు మండిపడ్డారు. వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు. ఈ వందల కోట్ల టెండర్ల కుంభకోణంపై శాసనసభలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని అన్నారు. నా దగ్గర ఈ స్కామ్ కు సంబంధించి ఇంకా పూర్తి ఆధారాలు, వివరాలు ఉన్నాయని.. వాటన్నింటినీ అసెంబ్లీ సమావేశాల్లో సభ సాక్షిగా బయటపెడతానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పూర్తి చేయగా, అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న 26 నియోజకవర్గాలకు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. కక్షపూరితంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్కూళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, అలాగే కొందరు బీజేపీ ఎమ్మెల్యేలకు మాత్రం స్కూళ్లు కేటాయించారని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు అన్నారు. కాంట్రాక్టర్లు ఆర్గనైజ్డ్ రింగ్ గా అయ్యి పనులను పంచుకుంటున్నారని అన్నారు. 76 స్కూళ్లకు సంబంధించిన ప్రతి టెండర్ కి ఎక్సెస్ ధర కోట్ చేసి దక్కించుకున్నారని తెలిపారు. టెండర్లలో కనిష్టంగా 4.59? నుంచి గరిష్టంగా 4.96? ఎక్సెస్‌తో, నిబంధనల ప్రకారం 5? దాటకుండా పక్కా ఎ÷–లాన్‌తో కొల్లగొట్టారని విమర్శించారు. ఒక్కో స్కూలుకు రూ. 250 కోట్లు కేటాయించగా, అందులో సివిల్ వర్క్స్ కోసమే సుమారు రూ. 150 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 76 స్కూళ్లకు సంబంధించి ప్రభుత్వ అంచనా వ్యయం రూ. 10,199.54 కోట్లు కాగా, కాంట్రాక్టర్లు దాన్ని రూ. 10,693.55 కోట్ల ఎక్సెస్‌తో దక్కించుకున్నారని అన్నారు. అంటే కేవలం ఈ టెండర్ల ద్వారా సుమారు రూ. 494 కోట్లు ప్రజాధనాన్ని అదనంగా దోచిపెడుతున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరల్లో అత్యధికంగా 4.95 శాతం ఎక్సెస్ ధరకు టెండర్లు కేటాయించడం పలు అనుమానాలకు కలిగిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గంలో 4.95 ఎక్సెస్.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్ నగర్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని.. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గం కొల్లాపూర్ లో 4.77 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని చెప్పారు. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ ఈస్ట్ లో 4.99 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గం నల్గొండలో 4.87 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గం మంథనిలో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని తెలిపారు.

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం



మొదటిపేజీ తరువాయి..

రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు.. ప్రగల్భాలు

మొదటిపేజీ తరువాయి..

స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు.

## 5లక్షలతో ఇందిరమ్మ జీవిత బీమా

మొదటిపేజీ తరువాయి..

అంచనాలతో రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల మేర ఈ బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.

## వాహనానికి నిప్పు పెట్టిన దుండగులు

చర్ల, (ప్రజా జ్యోతి ):



చర్ల మండలంలో గురువారం తేగడ గ్రామంలో గుర్తుతెలియని వారు ఇంటిముందు పార్కింగ్ చేసిన వాహనానికి నిప్పు పెట్టారు. తేగడ గ్రామానికి చెందిన భోదిరెడ్డి. అశోక్ కుమార్ రెడ్డి ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు తగలబెట్టేరని లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని మా కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీయడం కోసమే ఈ ఘటనకు పాల్పడ్డారని ఈ ఘటనకు పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను పోలీస్ శాఖ కఠినంగా శిక్షించాలని వాహనదారుడు అశోక్ కుమార్ రెడ్డి పోలీస్ శాఖను కోరుకున్నారు.

## రామయ్యను దర్శించుకున్న సమాచార హక్కు చట్టం కమీషనర్ పివి శ్రీనివాస్

భద్రాచలం, మార్చి 20, ప్రజాజ్యోతి: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ కుటుంబ



సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే లక్ష్మీతాయారు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో పివి శ్రీనివాస్కు ఆలయ వైదిక సిబ్బంది వేద ఆశీర్వచనం అందజేశారు. అలాగే దేవస్థానం తరపున జ్ఞాపికను, తీర్ధ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, పట్టణ ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు : ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రజా జ్యోతి: ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ సందేశం



ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలకు ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఎంతో గొప్పవని తెలిపారు. ఈ ఉపవాసాలను ఈద్–ఉల్–ఫితర్ పండుగతో ముగించుకుంటారని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో సోదరభావం పెంపొందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ కోరుకున్నారు.

## సాంకేతిక లోపంతో నిలిచిన మెట్రో సర్వీసులు

-రాయదుర్గం (బ్లూ లైన్) మార్గంలో శుక్రవారం ఉదయం సాంకేతిక కారణాల వల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాయదుర్గం వైపు వెళ్తున్న మెట్రో రైలు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ స్టేషన్‌లో అకస్మాత్తుగా ఆగిపోయింది. సాంకేతిక సమస్య తలెత్తడంతో దాదాపు 12 నిమిషాల పాటు రైలు అక్కడే నిలిచిపోయింది. సాంకేతిక సమస్యతో మెట్రో సర్వీసులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దాదాపు 20 నిమిషాల పాటు సేవలు నిలిచిపోయాయి. మరమ్మతుల అనంతరం మెట్రో సర్వీసులు కొనసాగుతున్నాయి.

రాయదుర్గం-అమీర్‌పేటలో ఓ మెట్రో సాంకేతిక కారణంతో నిలిచిపోయింది. దీంతో ఇరు మార్గాల్లో మెట్రో రైళ్లను ఆపేశారు. ఈ క్రమంలో ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందారు. దీని ప్రభావంతో ఈ మార్గంలోని ఇరువైపులా నడిచే రైళ్లపై ప్రభావం పడింది. ఒక్కసారిగా రైళ్లు నిలిచిపోవడంతో కార్యాలయాలకు, ఇతర పనులకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెట్రో సిబ్బంది వెంటనే స్పందించి సాంకేతిక లోపాన్ని సరిచేశారు. సమస్య క్లియర్ కావడంతో రైళ్లు తిరిగి ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకుంటు న్నాయని మెట్రో అధికారులు తెలిపారు. అయితే, తరచూ ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెట్రో యాజమాన్యం సరైన నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967